# ఆర్థిక సంక్షోభంలో జిహెచ్ఎంసి

-ప్రతినెలా 400కోట్లు లేనిదే ముందుకు సాగని పరిస్థితి

-జీతభత్యాలు, పెన్షన్, మెయింటెనెన్స్ చెల్లింపులకు గండం

-ప్రాపర్టీ టాక్స్,టౌన్ ప్లానింగ్ ఆదాయంపైనే అధిక ఆశలు




**హైదరాబాద్,జులై 31,ప్రభాతవార్త:**
గ్రేటర్‌లోని సుమారు కోటి 26 లక్షల మంది జనాభాకు అత్యవసర సేవలందించే జీహెచ్ఎంసీలో ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతుంది. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో 2015 నుంచి 2022 వరకు చేసిన సుమారు రూ.6553 కోట్ల అప్పుల కారణంగా ఆర్థికంగా దివాలా తీసిన జీహెచ్ఎంసీలో ఈ నెల నుంచి నెలకు కనీసం రూ. 400 కోట్ల లేనిదే ముందు సాగని పరిస్థితి నెలకున్నట్లు అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ప్రతి నెల రూ. 100 కోట్ల పైనే చేసిన అప్పులకు అసలు మిత్తీలను చెల్లించటంతో పాటు మరో రూ. 136 కోట్ల జీతభత్యాలు, పెన్షన్ల చెల్లింపులు, మరో రూ. వంద కోట్ల రొటీన్ మెయింటెనెన్స్, ఇతర ఇంధన ఖర్చులతో కలిపి ఇకపై ప్రతి నెల రూ 400 కోట్ల కావల్సి ఒదేనని, ప్రస్తుతం జీహెచ్ఎంసీకి ఉన్న ఆర్థిక వనరులతో అంత పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చుకోవటం కష్టతరమేనని అధికారులు భావిస్తున్నారు. ప్రతి నెల జీహెచ్ఎంసీకి రాష్ట్ర ప్రభుత్వం రూ. 200 కోట్లు చెల్లిస్తున్నా, ఈ నెలాఖరు నుంచి సర్కారు మరింత ఎక్కువ సహాయం చేస్తే తప్పా, ముందుకు సాగని దుస్థితి నెలకొంది. ముఖ్యంగా కొద్ది నెలల క్రితం రూ. వెయ్యి కోట్ల పై చిలుకు పేరుకుపోయిన కాంట్రాక్టర్లకు మార్చి మాసం వరకు చేసిన పనుల తాలుకూ బిల్లులను క్లియర్ చేయటంతో ఈ పరిస్థితి వచ్చిందని అధికారులు చెబుతున్నారు. వచ్చే నెల 1వ తేదీన చెల్లించాల్సి న జులై మాసం జీతాలు, పెన్షన్ల చెల్లింపులు కూడా సకాలంలో చెల్లించటం కష్టతరమయ్యే పరిస్థితులున్నాయి. కానీ ఆర్థికంగా ఎంత క్లిష్టమైన పరిస్థితులున్నా, జీహెచ్ఎంసీ కి ఏళ్ల తరబడి సేవలందించిన రిటైర్డు ఉద్యోగులకు ఫస్ట్ పెన్షన్లు చెల్లించాలని, వీరిలో ఎక్కువ మంది రిటైర్డు ఉద్యోగులు కేవలం జీతాలపైనే ఆధారపడి జీవిస్తున్నందున, వారికి ముందుగా చెల్లించిన తర్వాతే జీతాల చెల్లింపులకు వెళ్లాలని భావిస్తున్నట్లు తెలిసింది. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం జీహెచ్ఎంసీకి రూ.250 కోట్ల స్పెషల్ ఫండ్ ను రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించింది. కానీ ఇంకా సర్కారు ఖాతా నుంచి బల్దియా ఖాతాకు ఆ నిధులు క్రెడిట్ కాలేదని తెలిసింది. త్వరలోనే బల్దియా ఖాతాలోకి క్రెడిట్ అయినా సర్కారు ప్రతి నెల ఇచ్చే ఆర్థిక సహాయం కింద ఆనిధులను బదాలాయించే ఛాన్స్ ఉన్నా, ఈ నెల నుంచి నిధుల లేమి జీహెచ్ఎంసీని వెంటాడనున్నట్లు సమాచారం.

**టాక్స్ పైనే ఆశలు..**

జీహెచ్ఎంసీ ప్రధాన ఆర్థిక వనరైన ప్రాపర్టీ ట్యాక్స్ కలెక్షన్, ప్లానింగ్ ఆదాయంపైనే అధికారులు ఎక్కువగా ఆశలు పెట్టుకుంటారు. వర్తమాన ఆర్థిక సంవత్సరం (2025-26) చివరి కల్లా ప్రాపర్టీ ట్యాక్స్ రూ. 2500 కోట్ల టార్గెట్ పెట్టుకున్న జీహెచ్ఎంసీ ప్రతి నెల రూ వంద కోట్ల ట్యాక్స్ కలెక్షన్ చేయాల్సి ఒదేనని, చేస్తేనే జీతాలు, పెన్షన్లు చెల్లింపులు సాధ్యమవుతాయని ఇప్పటికే అధికారులు ట్యాక్స్ సిబ్బంది ట్యాక్స్ ఇన్ స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లుకు ఖచ్చితమైన ఆదేశాలిచ్చి, టార్గెట్లు కూడా ఫిక్స్ చేశారు. కానీ జూలై మాసం ముగింపు సమీపిస్తున్న ఇప్పటి వరకు ట్యాక్స్ కలెక్షన్ కేవలం రూ. 46 కోట్లు మాత్రమే కలెక్షన్ అయినట్లు సమాచారం. ప్రతి నెల మాధిరిగానే ఈ సారి కూడా రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్లను విడుదల చేసినా, నెల మొత్తం అయ్యే ఖర్చులకు కావల్సి న రూ.400 కోట్లలో మరో రెండు వంద కోట్ల ఎక్కడి నుంచి సమకూర్చుకోవాలని అధికారులు ఆలోచన చేస్తున్నారు. ఇక ప్లానింగ్ ఆదాయం కూడా కనీసం వంద కోట్లు రాకపోవటంతో జీతాలు, పెన్షన్లు, రొటీన్ మెయింటనెన్స్ కు అవసరమైన మరో రూ. వంద కోట్లను ఎక్కడి నుంచి సమకూర్చుకోవాలని అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఆడిట్ విభాగానికి షెడ్యూల్ జారీ ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఆర్థిక శాఖలోని ఆడిట్ విభాగానికి ప్రత్యేకంగా షెడ్యూల్ జారీ చేసినట్లు సమాచారం.

జీతాలు, సరెండర్ లీవ్స్ వంటి సప్లిమెంటరీ బిల్లులు పెట్టొద్దని, కేవలం అత్యవసర సేవలైన వాహనాల ఇంధనం, సిబ్బంది జీతభత్యాలు వంటివి మాత్రమే నెలాఖరు లో పెట్టాలని ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం ఈ నెల మొదటి వారం వరకు సరెండర్ లీవ్స్, పెండింగ్ జీతాలు వంటి సప్లిమెంటరీ బిల్లులు పెట్టొద్దని, వర్తమాన నెలకు సంబంధించిన జీతాల బిల్లులు మాత్రమే పెట్టాలని ఆడిట్ సెక్షన్‌కు సూచించినట్లు తెలుస్తుంది.



# హైదరాబాద్ వార్త

# 'రేషన్ కార్డులు' పంపిణీకి సర్వం సిద్ధం

-నేటి నుంచి మూడురోజులపాటు కార్యక్రమం -జిల్లాలో కొత్తగా 55378 రేషన్ కార్డులు

**హైదరాబాద్,జూలై 31,ప్రభాతవార్త:**
జిల్లాలో నూతన ఫుడ్ సెక్యూరిటీ కార్డులు (రేషన్ కార్డులు) పంపిణీకి సర్వం సిద్ధమైంది. నేటి నుంచి మూడురోజుల పాటు నగరవ్యాప్తంగా కార్డులు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ హరిచందన దాసరి ఒ ప్రకటనలతో తెలిపారు. వీటిని బీసీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం తొలుత ఖైరతాబాద్, కంటోన్మెంట్ అలాగే జుబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజక వర్గాలలో చేపట్టామని తెలిపారు. ఇప్పటివరకు సిద్ధంగా ఉన్న 55378 కార్డులతో 2,01,116 మంది లబ్ధిదారులకు లబ్ది చేకూరుతుందని తెలిపారు. అదేవిదంగా 1,37,947 పాత కార్డులలో అర్హులను చేర్చడంతో 2,32,297 మంది లబ్దిదారులకు లబ్ది కలుగుతుందని అన్నారు.నేడు బంజారాహిల్స్ బంజారా భవన్‌లో ఖైరతాబాద్ కుసంబంధించిన కార్డులు ఉదయం 10.00 గంటలకు అలాగే మధ్యాహ్నం 12.00 గంటలకు లీప్యాలెస్ బలంరాయి జింఖానా గ్రౌండ్ ఎదురుగా, మధ్యాహ్నం 3 గంటలకు హబీబ్ ఫాతిమా నగర్ కమ్యూనిటీ హాల్, రహమత్ నగర్ జూబ్లీహిల్స్ లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా తేదీ 2.8.2025 న ఉదయం 10గంటలకు అంబర్పేట్ నియోజకవర్గం, మధ్యాహ్నం 12 గంటలకు ముషీరాబాద్ నియోజకవర్గం, అలాగే 3 గంటలకు సికింద్రాబాద్ నియోజకవర్గంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.3న ఉదయం చార్మినార్ నియోజకవర్గం, మధ్యాహ్నం 12 గంటలకు కార్వాన్ అలాగే 3గంటలకు చంద్రాయనగుట్ట నియోజకవర్గం లలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్ర మం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.కావున ఆ యా ప్రాంతాల లబ్ధిదారులు, ప్రజలు ఎక్కువ సం ఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.



# బతుకమ్మ కుంటను సందర్శించిన కేంద్ర బృందం

-హైడ్రా కృషిని అభినందించిన అధికారులు

**హైదరాబాద్, జులై 31,ప్రభాతవార్త:**
అంబర్‌పేటలోని బతుకమ్మ కుంటను కేంద్ర గృహ నిర్మాణ, పట్టన వ్యవహారల మంత్రిత్వ శాఖ (ఎంఒహెచ్‌యూఏ)కు చెందిన అధికారుల బృందం గురువారం సందర్శించింది. చెరువు చుట్టూ తిరుగుతూ.. అభివృద్ధిని దశలవారీ తెలుసుకుంది. ఒకప్పుడు చెత్త, నిర్మాణ వ్యర్థాలతో నిండిన ప్రాంతం చెరువులా రూపాంతరం చెందడాన్నిపాత చిత్రాలను చూసి ఆశ్చర్యపోయింది. చెరువుల పరిరక్షణకు జాతీయ స్థాయిలో బతుకమ్మ కుంట ఒక నమూనా అవుతుందని బృందానికి నాయకత్వం వహించిన కేంద్ర గృహ నిర్మాణం, పట్టన వ్యవహారల మంత్రిత్వ శాఖ అడిషనల్ చీఫ్ టౌన్ ప్లానర్ మోనీస్ ఖాన్ పేర్కొన్నారు. కబ్జాల చెర నుంచి విముక్తి కల్పించడం మండు వేసవిలో రెండు మీటర్ల లోతు తవ్వగానే గంగమ్మ తల్లి ఉబికి వచ్చే వీడియోలను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. హైడ్రా పనితీరు గురించి వార్తల్లో చదివాం.. నేడు క్షేత్రస్థాయిలో తెలుసుకున్నామని చెప్పారు. చెరువు చుట్టూ ఇంకా అభివృద్ధి చేయాల్సి న అంశాలను అడిగి తెలుసుకున్నారు. చెరువు అభివృద్ధితో ఇక్కడి ప్రాంతం సుందరంగా తయారవ్వడమే కాకుండా.. ఇక్కడ భూముల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని అన్నారు.

**వరద నీరు ఎలా ..?**

చెరువుకు ఆనుకుని సాగే మురుగు కాలువలోంచి వరద నీరు మాత్రమే వచ్చేలా ఇన్‌లెట్‌ను నిర్మించడాన్ని చూసి కేంద్ర గృహనిర్మాణ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి బృందం ముచ్చట పడింది. ఇటీవల కురిసిన వర్షాల సమయంలో వరద నీరు ఎలా వచ్చి చేరిందో వీడియాల ద్వారా హైడ్రా అధికారులు కేంద్ర బృందానికి చూపించారు. ఈ వరద నీరు గతంలో ఎటు వెళ్లేదని.. స్థానికులతో కూడా మాట్లాడి ఈ బృందం తెలుసుకుంది. వరద నీరు తమ బస్తీలను, కాలనీలను ముంచెత్తేది.. ఈ సారి ఆ వరద చెరువుకు చేరిందని చెప్పడంతో మరింత లోతుగా అధ్యయనం చేయడం ప్రారంభించింది. చెరువు ఔట్‌లెట్లను కూడా పరిశీలించింది. కేంద్ర గృహనిర్మాణ మంత్రిత్వ శాఖ అసోసియేట్ టౌన్ ప్లానర్ సందీప్ రావుతో పాటు.. హైడ్రా అధికారులు మోహనరావు, బాలగోపాల్, చెరువులను అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న విమోస్ టెక్నోక్రాట్ ఎండీ పి. యూనస్, జీహెచ్ ఎంసీ అడిషనల్ చీఫ్ సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, సిటీ ప్లానర్ ఉమాదేవి తదితరులు కేంద్ర బృందంతో ఉన్నారు.



చెరువు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కేంద్ర బృందం

# దోమల కట్టడిపై జిహెచ్ఎంసి ఫోకస్

-నగరంలో ముమ్మరంగా యాంటి లార్వా ఆపరేషన్లు

-కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్న కమిషనర్

-నెలరోజులుగా 15,500కాలనీల్లో దోమల నివారణ కార్యక్రమాలు

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:**
బల్దియా కమిషనర్ ఆర్‌వి కర్ణన్ ఆదేశాల మేరకు నగర ప్రజలను దోమల బాధ నుండి రక్షించేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ ఎంసీ) ముమ్మరంగా యాంటీ లార్వా ఆపరేషన్ల ఫోకస్ పెట్టింది. ఒక్క జులై నెలలో 15,500 కు పైగా కాలనీలల్లో దోమల నివారణకు యాంటి లార్వా ఆపరేషన్ లు చేపట్టింది. అంతేకాకుండా దోమలు కుట్టకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు సంబంధిత కరపత్రాలను ఇంటింటికి వెళ్లి జిహెచ్ఎంసి పంపిణీ చేస్తుంది. యాంటి లార్వా ఆపరేషన్ లలో వేలాది మంది సిబ్బంది పాల్గొంటుండగా ఇప్పటివరకు 34 లక్షల 45 వేల 357 ఇండ్లను రెండు మూడు సార్లు రిపీట్‌గా తనిఖీ చేయగా లార్వా తో ప్రభావమైన ఇండ్లు 1.5 శాతం ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. అలాగే ఒక కోటి 10 లక్షల 35 వేల కంటైనర్లను తనిఖీ చేయగా 0.5 శాతం కంటైనర్లు ప్రభావితమైనట్లు నిర్ధారణ అయ్యింది. ఈమాసంలో 1700 కు పైగా స్కూల్ లలో, 320 కు పైగా కళాశాలలో ఐఆర్ఎస్ స్ప్రే పిల్లలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.పకడ్బందీ ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధులు ప్రబలకుండా చేపడుతున్న కార్యక్రమాలను కమిషనర్ ఆర్‌వి కర్ణన్ ప్రతి రోజూ పర్యవేక్షణ చేస్తున్నారు. లోటుపాట్లను సమీక్షిస్తూ యాంటీ లార్వా ఆపరేషన్ల ప్రభావంతంగా చేపట్టేందుకు అధికారులకు మార్గనిర్దేశం చేస్తున్నారు. బల్దియా క్రమం తప్పకుండా చేపడుతున్న చర్యలు క్షేత్ర స్థాయిలో సత్ఫలితాలను ఇస్తున్నాయి. గతం కంటే కీటక జనిత వ్యాధులు తక్కువ నమోదు అయ్యాయి.



నీరునిలిచిన ప్రాంతంలో యాంటిలార్వా స్ప్రే చేస్తున్న దృశ్యం

# శేరిలింగంపల్లిలో కమిషనర్ ఆర్.వి కర్ణన్ పర్యటన

మాన్సూన్ స్పెషల్‌డ్రైవ్ ఆకస్మికంగా తనిఖీ



జెడ్‌సి హేమంత్ సహదేవ్‌రావుతో కలిసి పరిశీలిస్తున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్

**హైదరాబాద్, జులై 31,ప్రభాతవార్త:**
వర్షాకాల పారిశుద్ధ్య ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ జీహెచ్ఎంసీ ఆర్.వి కర్ణన్ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు.శేరిలింగంపల్లి జోన్‌లో గురువారం ఉదయం వర్షాకాల పారిశుద్ధ్య ప్రత్యేక కార్యక్రమాన్నిజోనల్ కమిషనర్ బోర్కడే హేమంత్ సహదేవ్ రావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట కావూరి హిల్స్ లో తనిఖీలు చేసి కార్మికులతో మాట్లాడారు. కాలనీలలో పరిశుభ్రత చర్యలు ప్రభావవంతంగా చేపట్టాలన్నారు.అలాగే డిప్యూటీ కమిషనర్,స్థానిక అధికారులతో కలిసి పారిశుద్ధ్య పనులను సమీక్షించారు.తదనంతరం పటాన్ చెరువును సందర్శించి తనిఖీ చేపట్టారు.ఈసందర్భంగాఇంటెన్సివ్ శానిటేషన్ డ్రైవ్‌లు, యాంటీలార్వా స్ప్రేయింగ్ ఆపరేషన్‌లు, సీజనల్ డిసీజ్ నివారణ అంశాల ను సమీక్షించారు. క్షేత్రస్థాయిలో అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ పారిశుద్ధ్య పనులను వేగంగా చేపట్టాలన్నారు.దోమల వృద్ధినీ అరికట్టేందుకు డ్రై డే కార్యకలాపాలను ముమ్మరంగా చేపట్టాలన్నారు. పౌర చైతన్యం, అవగాహన కార్యక్రమాలు చేపట్టి, వారి సహకారంతో దోమలు సహా కీటక జనిత వ్యాధుల ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించాలని చెప్పారు.

# పదవీ విరమణ పొందిన పోలీసులకు సన్మానం

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:**
హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో పదవి విరమణ పొందిన పోలీసు అధికారులను ఆయా కమిషనరేట్ల ఉన్నతాధికారులు గురువారం ఘనంగా సత్కరించారు. పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్థ వంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు అభినందించారు. పదవి విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో హైదరాబాద్ కమిషనరేట్‌లో జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అడ్మిన్ పరిమళ హానా నూతన్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సి.శ్రీనివాస్, సైబరాబాద్ కమిషనరేట్‌లో సీపీ అవినాష్ మహంతి, రాచకొండ కమిషనరేట్‌లో సీపీ సుధీర్‌బాబుతో సహా పలువురు ఉన్నతాధికారులు, పోలీస్ సంక్షేమ సంఘం అధ్యక్షులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



# ఉసురు తీసిన దాంపత్య బంధం

-కుటుంబ కలహాలతో భార్య, భర్త వేరువేరుగా ఆత్మహత్యలు

**కొంపల్లి, జులై 31, ప్రభాతవార్త :**
భార్యాభర్తల మధ్య ఏర్పడ్డ తగాదాలు ఇరువురి ఆత్మహత్యలకు దారితీసాయి. నగర శివార్లలోని బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ప్రగతి నగర్ నిఖిలానగర్ శాంతివనం బి బ్లాక్ అపార్ట్‌మెంట్‌లో నివసించే వేల్పూరి దుర్గా రాగిణి (22)కి వేల్పూరి దుర్గా శ్రీనివాసులు అనే వ్యక్తితో 2019లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం గత పది రోజులుగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. దీంతో రాగిణి భర్త శ్రీనివాసులు ఆమెకు దూరంగా ఉంటూ వేరే ఇంట్లో నివసిస్తున్నాడు. అయితే బుధవారం ఉదయం రాగిణి తాను ఉంటున్న రూమ్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. గత కొంతకాలంగా భర్తతో గొడవలు జరుగుతుండగా మధ్యవర్తులు ఇద్దరు మధ్య సఖ్యత కోసం ప్రయత్నించారు. ఆ ప్రయత్నాలు విఫలమయ్యాయి. దీంతో ఆమె మానసిక వేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె మరణించడంతో స్థానికులు ఆమె భర్త శ్రీనివాస్‌కు సమాచారం ఇచ్చి తలుపులు బలవంతంగా తెరిచి చూడగా ఆమె ఉరివేసుకొని చనిపోయి ఉంది. తర్వాత రాగిణి భర్త వేల్పురి దుర్గా శ్రీనివాసులు వద్దకు మల్లేశ్వరరావు వచ్చి విషయాన్ని తెలియజేశారు. అనంతరం మల్లేశ్వరరావు దుర్గా శ్రీనివాసులు, అతని కుమారుడు వేరువేరు బైకులపై తన భార్య మరణించిన సంఘటన స్థలానికి బయలుదేరారు. అనంతరం శ్రీనివాసులు వారితో కలిసి వెళ్లకుండా మధ్యలోనే తన బైక్‌ని ఆపి వెనుతిరిగి వెళ్ళిపోయాడు. ఇది తెలియని మిగతావారు రాగిణి చనిపోయిన చోటికి వెళ్లి అక్కడ విషయాలు తెలుసుకుంటూ ఆమె చనిపోయిన విషయం మాట్లాడుకుంటూ ఉన్నారు. చాలాసేపటి వరకు రాగిణి భర్త శ్రీనివాసులు అక్కడికి రాకపోవడంతో వారికి అనుమానం వచ్చింది. ఈలోపే దుర్గా శ్రీనివాసులు కుమారుడు దుర్గా శ్రీనివాసులుకి ఫోన్ చేయగా రిసీవ్ చేయలేదు. కాగా వేల్పురి దుర్గా శ్రీనివాసులు ఉంటున్న రూమ్‌లోనే బెడ్ షీట్‌తో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలియడంతో హుటాహుటిన వారంతా శ్రీనివాసులు మరణించిన రూము వద్దకు వెళ్లి పరిశీలించగా ఆయన అప్పటికే చనిపోయి ఉన్నాడు. కుటుం బంలో భార్యాభర్తల మధ్య చెలరేగిన మనస్పర్థలు ఇరువురి ఆత్మహ త్యలకు కారణం కావడంతో స్థానికులు, ఇరువురి బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. సమాచారం అందుకున్న బాచుపల్లి పోలీసులు ఇద్దరి మృతదేహాలను పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



వేల్పూరి దుర్గా రాగిణి, వేల్పూరి దుర్గా శ్రీనివాసులు ఫైల్ ఫోటో

# రాజీవ్ స్వగృహ కేటాయింపులో అవకతవకలు

-ఆందోళన నిర్వహించిన దరఖాస్తుదారులు

-ప్రస్తుత నివాసితులతో మిలాఖత్ అయినట్లు ఆరోపణ

-అనేక నెంబర్లు బ్లాక్ చేశారు : సిపిఎం

**ఎల్.బి.నగర్, జూలై 31 ప్రభాతవార్త:**
రాజీవ్ స్వగృహ కేటాయింపులో అనేక అవకతవకలు జరిగాయని అందుకు రాజీవ్ స్వగృహ అధికారులు లాలూచీపడ్డారని ఆరోపిస్తూ దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఆందోళన చేపట్టారు. బుధవారం నాగోల్ డివిజన్ బండ్లగూడలోని రాజీవ్ స్వగృహ సింగిల్, డబల్, త్రిబుల్ బెడ్ రూమ్ ల ఇండ్ల కేటాయింపులో సంబంధిత అధికారులు లాలూచీపడి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అన్యాయం చేశారని సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి గురువారం ఆరభించారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సిపిఎం పార్టీ మద్దతు తెలిపారు. ఆన్ లైన్ లో నిర్వహించిన డ్రా పద్ధతిలో ఎవరికి వచ్చింది ఎప్పటికప్పుడు తెలియజేస్తామని చెప్పిన అధికారులు ఎలాంటి విషయాలు తెలియకుండా అనేక నెంబర్లను బ్లాక్ చేశారని సిపిఎం నాయకులు, దరఖాసుదారులు నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు రాకుండా అధికారులు అనుకున్న వాళ్ళకి కేటాయించారని ఆరోపించారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ అధికారులు చేతివాటాన్ని ప్రదర్శించి వారికి అనుకూలంగా ఉన్నవారికి కేటాయింపులు చేశారని తెలిపారు. కేటాయించిన లిస్టును వెంటనే విడుదల చేయాలని, అందులో జరిగిన అవకతవకలకు సంబంధించి విచారణ చేపట్టి అసలైన లబ్ధిదారులకు న్యాయం చేసే విధంగా డ్రా పద్ధతి నిర్వహించి అసలైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం డ్రా తీసిన పద్ధతి ఆన్ లైన్ లో చూపిస్తామని చెప్పిన అధికారులు చూపించకుండానే వారితో మిలాఖత్ అయిన వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వెంటనే ఉన్నతాధికారులు ఈ విషయంపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అనేక సందర్భాలలో ఆన్ లైన్ లో చూపించకుండానే అధికారులు ఇష్టం వచ్చిన పద్ధతిలో కేటాయించారని ఆందోళన చేస్తున్న లబ్ధిదారులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే రాజీవ్ స్వగృహాలో నివాసం ఉంటూ అధికారులతో సంబంధాలు ఉన్నవారు కలిసి దరఖాస్తు చేసుకున్న చాలామంది లబ్ధిదారులకు అన్యాయం చేశారని ఆరోపిస్తున్నారు. అధికారులు జరిపిన అవకతవకలను పరిశీలించి అసలైన లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా బెడ్ రూమ్ లు కేటాయించాలని ప్రబుత్వాన్ని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. రాజీవ్ స్వగృహాలో జరిగిన అవకతవకలను వెలికి తీసి దరఖాస్తుదారులకు న్యాయం చేయాలని, తక్షణమే బుధవారం కేటాయించిన వారి లిస్ట్ ని ఆన్ లైన్ లో పెట్టాలని దరఖాస్తుదారులతోపాటు సిపిఎం డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందొళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



ఆందోళన చేస్తున్న దరఖాస్తుదారులు

## బాధ్యతలు స్వీకరించిన అంబర్‌పేట్ గౌడసంఘం



బాధ్యతలు స్వీకరిస్తున్న అంబర్‌పేట్ గౌడ సంఘం నూతన కమిటీ సభ్యులు, చిత్రంలో తొలుపునూరి కృష్ణగౌడ్, బత్తిని రవీందర్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్, జులై 31 ప్రభాతవార్త**

గౌడ సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అంబర్‌పేట్ గౌడ సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గౌడ సంఘం చైర్మన్ బత్తిని రవీందర్ గౌడ్ అధ్యక్షుడు పంజాల గిరిధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్ అన్నారు. అంబర్‌పేట్ గౌడ సంఘం నూతన కమిటీ సభ్యులు తమ బాధ్యతలను గురువారం సంఘం కార్యాలయంలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ్‌లు సామాజిక, ఆర్థికంగా, రాజకీయంగా రాణించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గౌడ్ కులస్తుల సమస్యలను పరిష్కారానికి తమవంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు నదిపల్లి శ్రీహరి గౌడ్, బిందే మల్లికార్జున్ గౌడ్, మలక్ పేట సతీష్ ఆనంద్ గౌడ్, రుద్రగోని శ్రీధర్ గౌడ్ , సంయుక్త కార్యదర్శులు పంజాల మహేష్ గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్ , కార్యనిర్వహణ కార్యదర్శులు రంగ ప్రదీప్ గౌడ్, మారేడ్పల్లి రోహిత్ రాజు గౌడ్, కోశాధికారి చెరుకు రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జనహిత పాదయాత్ర విజయవంతంకావాలి : విహెచ్



చిలుకూరి శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మహేష్‌కుమార్‌గౌడ్, విహెచ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్, జులై 31 ప్రభాతవార్త**

పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన జనహిత పాదయాత్రలో పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపి వి.హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్‌గౌడ్‌తో కలిసి ఆయన చిలుకూరి శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వి.హనుమంతరావు మాట్లాడుతూ జనహిత పాదయాత్ర విజయ వంతం కావాలని శ్రీవేంకటేశ్వరస్వామిని కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు అప్సర్ యూసుఫ్ జాయి, పీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, అంబర్పేట్ మైనార్టీ అధ్యక్షుడు ఫరీద్ హమీద్ భాయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.కృష్ణయ్యను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించాలి -రవి కుమార్ యాదవ్



తెలంగాణ బిసి విద్యార్థి సంఘం సమావేశంలో మాట్లాడుతున్న బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రవికుమార్ యాదవ్

**హైదరాబాద్, జులై 31 ప్రభాతవార్త**

సంఘ సంస్కర్త, బీసీల జాతి కోసం 50 సంవత్సరాలు అనేక ఉద్యమలలు చేసిన బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యను ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించాలని తెలంగాణ బిసి విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.రవికుమార్ యాదవ్ ఎన్డీఏ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే ఆయన బిసి సమాజానికి చేసిన సేవలను గుర్తించి పద్మశ్రీ అవార్డు కూడా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గురువారం బిసి భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ ఉద్యమ నేత, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బీసీల హక్కుల సాధనకు అలు పెరుగని పోరాటం చేస్తున్న యోధుడు కృష్ణయ్య అని ఆయన పేర్కొన్నారు. ఆర్.కృష్ణయ్యను పార్టీలకు అతీతంగా ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుంటే బీసీలకు సముచిత స్థానం కల్పించడంతో పాటు తెలంగాణకు తగిన గుర్తింపు వస్తుందన్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్ నుంచి ఉపరాష్ట్రపతిగా వెంకయ్య నాయుడు ఎన్నికయ్యారని, ఈసారి తెలంగాణకు ఆఅవకాశం ఇవ్వాలని కోరారు.

## తెలుగు సాహిత్యంలో సుస్థిరస్థానం సంపాదించిన వ్యక్తి బాలాంత్రపు వేంకటరమణ : కెవి.రమణాచారి



'కిన్నెర-సినారె సాహితీ పురస్కారం-2025'ను బాలాంత్రపు వేంకటరమణకు ప్రదానం చేసిన దృశ్యం

**చిక్కడపల్లి, జులై 31 ప్రభాతవార్త:** బాలాంత్రపు వేంకటరమణ తెలుగు సాహిత్యంలో సుస్థిరస్థానం సంపాదించారని ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారి అన్నారు. గురువారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబబ్బారావు కళావేదికలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో జ్ఞానపీఠ్ పురస్కారగ్రహీత, డాక్టర్ సి.నారాయణరెడ్డి 94వ జయంతి సందర్భంగా 'ప్రబంధ సాహిత్య విశ్లేషకుడు బాలాంత్రపు వేంకటరమణకు 'కిన్నెర-సినారె సాహితీ పురస్కారం-2025' ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వాహక సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్ ఆధ్వర్యంలో జరిగింది. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కె.వి.రమణాచారి హాజరై పురస్కారాన్ని ప్రదానం చేసి ప్రసంగించారు. మనుచరిత్రము"తో సహా అనేక కావ్యాలకు పరిచయాలు రాశారన్నారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, కవి, నారుమంచి వేంకట అనంతలక్ష్మి, తెలంగాణ సారస్వత పరిషత్ కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సినారె సినీ సంగీత విభావరి అద్భుతంగా సాగింది. ఇందులలో గాయనీ గాయకులు ఆమని, చంద్రతేజ, సుభాష్ గానం చేశారు.

## డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే ఇక జైలుకే

**చిక్కడపల్లి, జులై 31 ప్రభాతవార్త:** డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపితే ఇక జైలుకేనని బేగంపేట టిటిఐ ఇన్‌స్పెక్టర్ నాగుల అశోక్ అన్నారు. గురువారం చిక్కడపల్లి అరోరా డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులకు రోడ్డుభద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమం చిక్కడపల్లి ట్రాఫిక్‌పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ వీరేశం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నాగుల అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలనిలని, ప్రమాదాలు ఉచితం కానీ అవయవాలు ఉచితం కాదని, వాహనాలు ఎప్పుడు కూడా నిరక్ష్యంగా నడపరాదని, రోడ్డు భద్రత నియమాలను అందరూ తప్పకుండా పాటించాలని యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.

## సిఎం రమేష్ వ్యాఖ్యలపై కెటిఆర్ క్లారిటీ ఇవ్వాలి



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న శంకర్‌రావు, సుబ్బారావు రాణి తదితరులు

**హైదరాబాద్, జులై 31,ప్రభాతవార్త:**

గత పది రోజుల క్రితం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కమ్మ సామాజిక వర్గాన్ని అవమానపరిచేలా వ్యాఖ్యలు చేయసాడంటూ ఎంపీ సీఎం రమేష్ బహిరంగ ప్రకటనపై కేటీఆర్ క్లారిటీ ఇవ్వాలని తెలంగాణ కమ్మ సంఘాల సమైక్య డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌ల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమైక్య సభ్యులు రవి శంకర్ రావు, సుబ్బారావు, ఉప్పలపాటి రాణిలు మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 60 కమ్మ సంఘాలలో 25 లక్షల జనాభా ఉన్నారని తెలిపారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు అన్ని రాజకీయ పార్టీలలో తమ వంతు ప్రాతినిధ్యం వహిస్తున్నారని అన్నారు. అలాంటి కమ్మ సామాజిక వర్గ వ్యక్తులను అవమానించే విధంగా కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశాడని తన వద్ద సిసి కెమెరాల లో రికార్డ్ అయిన ఆధారాలు ఉన్నాయని సీఎం రమేష్ బహిరంగ ప్రకటన చేయడం. దీనిపై కేటీఆర్ స్పందించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. వెంటనే దీనిపై కేటీఆర్ స్పందించి స్పష్టత ఇవ్వాలని లేనిపక్షంలో కేటీఆర్ నిజంగానే వ్యాఖ్యలు చేశాడని తమ సామాజిక వర్గం నమ్మవలసి వస్తుందని అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయిన సమయంలో కూడా కేటీఆర్ ఇలానే వ్యాఖ్యలు చేశాడని సామాజిక వర్గాల జోలికి వస్తే ఎంతటి వారైనా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమైక్య సభ్యులు కంచర్ల గోపాలకృష్ణ, దిలీప్ చౌదరి పాల్గొన్నారు.

## 3న వేలాది మంది వైశ్యులతో 'వైశ్య రాజకీయ రణభేరి' : సత్యనారాయణ గుప్తా



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డా.కాచం సత్యనారాయణగుప్తా

**సైఫాబాద్, జులై 31 ప్రభాతవార్త:** జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యులకు వాటా కల్పించాలని వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డా.కాచం సత్యనారాయణగుప్తా డిమాండ్ చేశారు. 'మేము ఎంతో మా కంత' అనే నినాదంతో ఆగస్టు 3వ తేదీన నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో వేలాది మందితో 'వైశ్య రాజకీయ రణభేరి' నిర్వహిస్తున్నామని చెప్పారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ రణభేరికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను కాచం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ రణభేరి కార్యక్రమానికి ఆర్య వైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఆవోప), ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి (ఎసిపిఎస్) సంపూర్ణంగా మద్దతు తెలపడం అభినందనీయమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యులకు 30 ఎంపిపిలు, 30 జెడ్‌పిటిసిలు, 1 జెడ్‌పి ఛైర్మన్, ఒక మేయర్, 15 మున్సిపల్ ఛైర్మన్ స్థానాలలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు వర్గీకరణ చేయాలని, వైశ్య కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, కుల గణన నివేదికలో అగ్రవర్ణాల వివరాలను కులాల వారిగా ప్రకటించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే నామినేటేడ్ పదవుల్లో వైశ్యులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని, స్కిల్ విశ్వవిద్యాలయాల్లో వైశ్యులకు 25 శాతం సీట్లు కేటాయించాలని కోరారు. విదేశీ విద్య సహాయ నిధిని ఏర్పాటు చేసి వైశ్య విద్యార్థులకు తోడ్పాటును అందించాలని, వైశ్య బంధును ప్రారంభించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఇండస్ట్రీయల్ కారిడార్లలో వైశ్య పారిశ్రామిక వేత్తలకు 25 శాతం కేటాయించాలని కాచం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్, ఆవోపా రాష్ట్ర అధ్యక్షుడు నమశ్శివాయ, ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి అధ్యక్షుడు ప్రేమ్‌గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ జీవితం అందరికీ ఆదర్శప్రాయం : బండాప్రకాష్



బండారు దత్తాత్రేయను అవార్డుతో సత్కరిస్తున్న ప్రకాష్, వకుళాభరణం, దైవజ్ఞశర్మ, అరవింద్‌కుమార్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్, వెంకటేష్ తదితర అతిథులు

**రవీంద్రభారతి, జులై 31 ప్రభాతవార్త :** నిజజీవితం, రాజకీయాల్లో మానవతా విలువలకు, భారతీయ సంప్రదాయ వసుదైక కుటుంబానికి నిదర్శనంగా నిలిచి కేంద్ర మాజీమంత్రి, హర్యానా రాష్ట్ర పూర్వ గవర్నరు బండారు దత్తాత్రేయ అజాతశత్రువు అని ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని తెలంగాణ శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డా. బండా ప్రకాష్ అన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రతీయేటా ఆషాడబోనాలు ముగిసిన తర్వాత శ్రీ మహాకాళి మహేష్‌గౌడ్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు అధ్యక్షుడు జి.అరవింద్‌కుమార్ గౌడ్ నిర్వహించే కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు సభాధ్యక్షతన జరిగిన ప్రతిష్ఠాత్మక మహాకాళి మహేష్‌గౌడ్ బోనాల పురస్కారం-2025 ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన డా. బండాప్రకాష్ విశిష్ట అతిథులు జి.నిరంజన్, దాసోజు శ్రవణ్, మాజీమంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ తదితరులతో కలిసి సీనియర్ రాజకీయనాయకుడు, కేంద్ర మాజీమంత్రి, హర్యానా రాష్ట్ర పూర్వ గవర్నరు బండారు దత్తాత్రేయను ఘనంగా సత్కరించి మహాకాళి మహేష్ అవార్డును ప్రదానంచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ పాతబస్తీలో పుట్టిపెరిగిన తనకు ఈ పురస్కారం మరచిపోలేని గొప్ప అనుభూతినిచ్చిందని తెలిపారు. బోనాలు ఆడపిల్లల, స్త్రీమూర్తులకు అర్పించే భక్తితో కూడిన పండుగని, మన సంస్కృతిలో ఆడపిల్లల గౌరవాన్ని ప్రతిబింబించే ప్రత్యేక పండుగని అన్నారు. మహిళలను గౌరవించడం తన సంప్రదాయమని, ప్రజల ప్రేమే తనకు పెద్ద బహుమతి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జోగిని నిషాక్రాంతి, మారుతి యాదవ్, గోపిశెట్టి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉత్తమ పాత్రికేయులకు, ఉత్తమ అధికారులకు అవార్డులను అందజేశారు. కార్యక్రమ సమన్వయకర్తలుగా ప్రవీణ్‌కుమార్, కె.వెంకటేశ్‌లు వ్యవహరించారు. సభకుముందు ప్రదర్శింపబడిన బోనాల నృత్యరూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి వీక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.

## తెలుగు పాట ఉన్నంతకాలం హృదయాల్లో చిరస్థాయిగా డాక్టర్ సినారె

-విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి



ప్రముఖ గాయకుడు డి.ఎ.మిత్రకు 'సినారె సినీ సంగీత పురస్కారం-2025' ప్రదానం చేస్తున్న న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి

**చిక్కడపల్లి, జులై 31 ప్రభాతవార్త:**

తెలుగు పాట ఉన్నంతకాలంలో డాక్టర్ సినారె ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ జి.రాధారాణి అన్నారు. వంశీ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, సుశీలా నారాయణరెడ్డి ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జ్ఞానపీఠ పురస్కారగ్రహీత, పద్మభూషణ్, పూర్వ రాజ్యసభ సభ్యులు డాక్టర్ సి.నారాయణరెడ్డి 94వ జన్మదినోత్సవం సందర్భంగా ప్రముఖ గాయకుడు డి.ఎ.మిత్రకు 'సినారె సినీ సంగీత పురస్కారం-2025' ప్రదానోత్సవ సభ నిర్వాహక సంస్థ అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు ఆధ్వర్యంలో జరిగింది. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ రాధారాణి పురస్కారాన్ని ప్రదానం చేసి ప్రసంగించారు. తెలుగు భాష నేటికి సజీవంగా ఉజ్వలంగా ప్రజ్వలిస్తుంది అనడానికి కారణం సినారె రచనలు కూడా తోడై ఉన్నాయన్నారు. మనిషి నీ పతాక స్థాయిలో నిలిపిన కావ్యం విశ్వంభర, సినారే ఆ కావ్య రచన తో తెలుగు భాష కీర్తి ను జాతీయ స్థాయికి తీసుకు వెళ్లారు అని రాష్ట్ర వున్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రాధా రాణి అన్నారు. తెలంగాణా సాహిత్య పరిషత్ కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య మాట్లాడుతూ నారాయణ రెడ్డి కి పాట అంటే ప్రాణం అన్నారు ఇక పై పాటలను గానం చేసే వారికి సుశీల నారాయణ రెడ్డి ట్రస్ట్ పక్షన వంశీ సంస్థతో కలసి ప్రతి ఏటా నగదు పురస్కారం అందిస్తామనీ ప్రకటించారు. కార్యక్రమంలో విశ్రాంత రవాణా శాఖ ఉన్నతాధికారి సిఎల్ ఎన్.గాంధీ, తెలంగాణ సారస్వత పరిషత్ కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య, ప్రసారభారతీయులు వరప్రసాద్ రావు, నిర్వాహక సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ తెన్నేటి సుధాదేవి, మేనేజింగ్ ట్రస్టీ శైలజ సుంకరపల్లి తదితరులు పాల్గొన్నారు. సినీ సంగీత విభావరికి సూర్యతేజ, శివరామ్‌రెడ్డి, మోహన్ వాద్యసహకారాన్ని అందించారు.

## సిసి కెమేరాలకు మరమ్మతు చేయించాలని కమిషనర్‌కు వినతి



మణికొండలో పాడైపోయిన సీసీ కెమెరాలకు మరమ్మత్తులు చేయించాలని కమీషనర్ ప్రదీప్ కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**నార్సింగి, జులై 31 ప్రభాతవార్త :**

మణికొండ మున్సిపాలిటీలో కోట్ల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు అలంకార ప్రాయంగా మారాయని, పాడైపోయిన వాటికి వెంటనే మరమ్మత్తులు చేయించాలని కోరుతూ బిఆర్ఎస్ నాయకులు గురువారం కమీషనర్ ప్రదీప్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు సంగం శ్రీకాంత్, సీనియర్ నేతలు అందె లక్ష్మణ్‌రావ్‌లు మాట్లాడుతూ కోటి.20.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నిర్వాహణ లోపం కారణంగా పాడైపోయాయని, వెంటనే వాటిని బాగు చేయించాలని కమీషనర్‌ను కోరామన్నారు. సీసీ కెమెరాలు ఎక్కడుంటే అక్కడ దొంగతనాలు, దోపిడీలు, అసాంఘిక కార్యకలాపాలు తగ్గిన సంఘటనలు చాలా ఉన్నాయని, మణికొండలో సీసీ కెమెరాలు పెట్టిన అధికారులు వాటిని పట్టించుకోకపోవడంతో అవి పాడైపోయాయన్నారు. ఇటీవల వేణుగోపాల్ తన ఇద్దరు పిల్లలను పాఠశాలలో వదిలేందుకు వెళ్తుండగా ఆటో ఢీకొని తీవ్రంగ గాయపడ్డారు. మూడు రోజుల క్రితం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పైప్‌లైన్ రోడ్డులో ప్రమాదం జరిగి మరణించింది. ఈ రెండు సంఘటనలు జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాలు న్నాయని, కానీ అవి పని చేయడం లేదని, అలంకార ప్రాయంగా మారాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీసీ పుటేజిలు లభించి ఉంటే నిందితులకు కఠినమైన శిక్షలు పడే అవకాశం ఉండేదని పోలీసులు పేర్కొన్నారు. వెంటనే సీసీ కెమెరాలు పని చేసేలా చేయాలని కమీషనర్‌ను కోరామని తెలిపారు. ఈ విషయం నా దృష్టికి రాలేదని, పరిశీలించి సీసీ కెమెరాలను బాగు చేయిస్తామని తెలిపారు. కమీషణర్‌కు వినతిపత్రం ఇచ్చిన వారిలో బిఆర్ఎస్ నాయకులు కందాడ ప్రవీణ్, తిరుపతి, కిరణ్, బాబురావ్, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆటల వలన సంపూర్ణ ఆరోగ్యం : కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి



వట్టినాగులపల్లిలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌లో బ్యాటింగ్ చేస్తున్న నార్సింగి మున్సిపల్ కమీషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి.

**నార్సింగి, జులై 31 ప్రభాతవార్త :** క్రమం తప్పకుండా ఆటలు ఆడడం వలన సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని నార్సింగి మున్సిపల్ కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నార్సింగి మున్సిపల్ పరిధిలోని వట్టినాగులపల్లిలో ఉన్న మైదానంలో వంద రోజుల ప్రణాలికలో భాగంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది "క్రికెట్ టోర్నమెంట్"ను ఏర్పాటు చేసి క్రికెట్ ఆడారు. నాలుగు జట్లలో మేనేజర్ నాగేంద్రబాబు, డీఈ నరేష్ కుమార్ జట్లు ఫైనల్లో గెలుపు కోసం హోరాహోరీగా తలపడ్డాయి. మెరుగైన ప్రతిభను కనబర్చిన నాగేంద్రబాబు జట్టు విజయం సాధించింది. మున్సిపల్ కమీషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి సైతం క్రికెట్ షాట్లు ఆడి ఆటగాళ్లలో జోష్‌ను తీసుకు వచ్చారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా కృష్ణ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఆటలు మనలో ఆత్మ విశ్వాసంను పెంచుతాయని, జీవితంలో ఎదురయ్యే గెలుపు-ఓటములు, ఆటు-పోట్లు, ఒడి దుడుకులను సమానంగా తీసుకోవడం, ఎదుర్కొని నిలబడడంను అలవాటు చేస్తాయని తెలిపారు. ఒంటరిగా ప్రత్యర్థి మైదానంలోకి వెళ్లి వారిని ఔట్ చేసి వచ్చే కబడ్డీ ఆట మనలో వీరత్వంను పెంచుతుందని వివరించారు. యాంత్రిక జీవనంకు అలవాటు పడ్డ పట్టణ ప్రజలు సరదాగా ఆటలు ఆడితే అలసటంతా పోయి ఆనందంగా ఉంటామని కమీషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఢిల్లీలో జరిగే ధర్నాలో పాల్గొనాలని ఓబిసి చైర్మన్‌కు విజ్ఞప్తి



ఢిల్లీలో అనిల్ జైహింద్‌తో గుంజ శ్రీనివాస్

**సైఫాబాద్, జులై 31 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలలో వెనుకబడిన బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయడం ద్వారానే విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో అవకాశాలు మెరుగుపడతాయని, ఇందులో అత్యంత వెనుకబడ్డ వడ్డెర సామాజిక వర్గానికి న్యాయం జరుగుతుందని అఖిల భారత వడ్డెర సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఢిల్లీలోని ఎఐసిసి కార్యాలయంలో ఓబిసి జాతీయ ఛైర్మన్ డా.అనిల్ జైహింద్‌ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా గుంజ శ్రీనివాస్ మాట్లాడుతూ బిసిల రిజర్వేషన్‌ల సాధన కోసం ఆగస్టు 5, 6, 7 తేదీలలో జంతర్ మంతర్ వద్ద టిపిసిసి, కాంగ్రెస్ ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు అనిల్ జైహింద్ కూడా హాజరు కావాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఓబిసి సంపూర్ణంగా మద్దతు ప్రకటించాలని కోరారు. 3రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుంచి నుంచే కాకుండా ఆనేక రాష్ట్రాల నుంచి వడ్డెరుల పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని చెప్పారు. రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించేందుకు సిఎం రేవంత్‌రెడ్డితోపాటు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి వర్గం, ఎఐసిసి తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మినాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గం, తీవ్రంగా కృషి చేస్తున్నదని చెప్పారు.

## క్రిస్టియన్ మైనార్టీల దాడులు అరికట్టాలి : బిషప్ ప్రిన్స్





సికింద్రాబాద్‌లో మైనార్టీ క్రిస్టయన్‌లపై దాడులకు నిరసనగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కంటోన్మెంట్, జులై 31 ప్రభాతవార్త:**

మైనార్టీ క్రిస్టియన్లపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు క్రైస్తవ సంఘాలన్నీ ఏకం కావాలని బిషప్ ప్రిన్స్,ఫాదర్ విక్టర్ లు పిలుపునిచ్చారు. ఛతీషుగడ్‌లో క్రిస్టియన్ మైనార్టీ సిస్టర్ ప్రీతి మేరీ వందనా ప్రానీస్‌స్‌లపై అక్రమంగా కేసులు బనాయించి అరెస్ట్ చేసి నందుకు నిరసనగా గురువారం సాయంత్రం క్రిస్టియన్ ఖ్యాత్‌లిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ సెయింట్ ప్రానీస్ స్కూల్ నుంచి ఎస్.డి. రోడ్డు,సెయింట్ మేరీ చర్చి,సంగీత్ చౌరస్తా, మదర్ థెరిసా వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. అక్రమంగా, అకారణంగా అరెస్ట్ చేసిన ప్రీతిమేరీ, వందనా ప్రాన్సీస్‌లను తక్షణమే విడుదల చేయాలని, సిస్టర్లపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ప్లే కార్డులు చేత బూని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలు క్రిస్టియన్ సంఘాల నేతలు ఇమానియల్, రాజ్ అలెక్స్, మైఖేల్,సిస్టర్ ఆల్ ఫోన్స్, నాన్సీ, అడ్వకేట్ జెస్సీ, కురియన్ పాల్గొన్నారు.

## రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ క్షేత్రాధికారి నాగరాజుకు వీడ్కోలు



**రవీంద్రభారతి, జులై 31 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖలో క్షేత్రాధికారిగా సుదీర్ఘకాలం అత్యుత్తమ సేవలందించి ఈరోజు ఉద్యోగ విరమణ చేసిన ఆర్. నాగరాజు దంపతులను రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో గురువారం మధ్యాహ్నం సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ చేతులమీదుగా ఘనంగా సన్మానించి సాంస్కృతిక శాఖ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికి ప్రసంగించారు. నాగరాజు తెలుగుభాష, సంస్కృతితుల పరిరక్షణ, ప్రోత్సాహానికి చేసిన నిరంతర కృషి, నిబద్ధత శాఖకు ఎంతో మంచిపేరు, విలువైనవని, పలువురికి మార్గదర్శకమన్నారు. నాగరాజు పని పట్ల అంకితభావం, అకుంటిత దీక్షను హరికృష్ణ కొనియాడుతూ ఆయన శేషజీవితం ఆరోగ్యకరం, ఆనందదమయంగా నిండునూరేళ్లు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.రఘునందన్, డా. పి.విజయకుమార్, పి.నర్సింలు, ఆకుల రవి తదితర సాంస్కృతికశాఖ, రవీంద్రభారతి సిబ్బంది హాజరై నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

## బర్త్ డే పార్టీ పేరుతో పిలిచి అత్యాచార యత్నం

**హైదరాబాద్, జులై 31 ప్రభాతవార్త:** హైదరాబాద్‌కు చెందిన ఓ యువకుడు దారుణానికి పాల్పడ్డాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన ఓ యువతిని బర్త్‌డే పేరుతో తన ఇంటికి పిలిపించుకున్నాడు. ఆ తర్వాత ఆమెపై అత్యాచారం చేసేందుకు యత్నించాడు. ఈ ఘటన బాలానగర్‌లో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బాలానగర్‌కు చెందిన జే.సిద్దా రెడ్డి(24) ఇన్‌స్టాలో యాక్టివ్‌గా ఉంటూ.. అమ్మాయిలతో నిత్యం చాటింగ్ చేసేవాడు. ఈ క్రమంలో అతనికి మణికొండకు చెందిన ఓ యువతి(25) పరిచయమైంది. ఇక ఇద్దరూ ఫోన్ నంబర్లు మార్చుకున్నారు. తరుచుగా మాట్లాడుకునేవారు. నిన్న తన బర్త్ డే ఉందని చెప్పి సిద్దారెడ్డి.. ఆమెను తన ఇంటికి పిలిపించుకున్నాడు. అనంతరం ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ అత్యాచారం చేసేందుకు యత్నించాడు. అప్రమత్తమైన యువతి సిద్దారెడ్డి నుంచి తప్పించుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సిద్దారెడ్డి నల్లగొండ జిల్లాకు చెందిన వాడని తేలింది. సిద్దారెడ్డిని పోలీసులు అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకున్నారు.

## రోడ్డు భద్రతపై పాఠశాల విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తున్న టిటిఐ ఇన్స్పెక్టర్ అశోక్

**తార్నాక, జులై 31 ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని, నిరక్ష్యంగా డ్రైవింగ్ చేసి ప్రాణాలు పోగొట్టుకుట్టుకోవద్దని బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్ సూచించారు. యువత విద్యార్థులు ఎల్లప్పుడూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని ఇన్స్‌పెక్టర్ పేర్కొన్నారు. హైదరాబాద్ పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్, ట్రాఫిక్ జాయింట్ సి.పి. జోయల్ డేవిస్ ఇతర ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గురువారం బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్ తార్నాకలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా నాగుల అశోక్ ఇన్స్పెక్టర్ టిటిఐ బేగంపేట మాట్లాడుతూ రోడ్లు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్‌లు లేదా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఉపయోగించాలన్నారు. విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు ఎల్లప్పుడూ తల్లిదండ్రులు లేదా ఇతర పెద్దల సహాయం తీసుకోవాలి రోడ్లపై ఆడకూడదు, నడవడానికి ఎల్లప్పుడూ ఫుట్‌పాత్‌ను ఉపయోగించాలని, పిల్లలు, తల్లిదండ్రులకు ఇతర పెద్దలకు ఎల్లప్పుడూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని చెప్పాలని విజ్ఞప్తి చేశారు. బస్సు, ఆటో, కారు ఎక్కేటప్పుడు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, బాగా చదువుకుని తల్లిదండ్రులు గర్వపడేలా చేయాలన్నారు.అనంతరం చిలకలగూడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ అందరు రహదారులపై ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు, ప్రిన్సిపాల్ ప్రశాంతి, బేగంపేట టిటిఐ సిబ్బంది అయాన్ కృష్ణ పాల్గొన్నారు.

## దేవరాయాంజల్ మల్లన్నకాలనీ ఫేస్ 2లో కార్డన్ సెర్చ్



పోలీసులు స్వాధీనం చేసుకున్న లిక్కర్, గ్యాస్ సిలిండర్లు ఇతర వస్తువులు

**పేట్ బషీరాబాద్, జులై 31, ప్రభాతవార్త**

సైబరాబాద్ కమిషనరేట్ మేడ్చల్ జోన్ పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో దేవరాయంజల్ మల్లన్నకాలనీ ఫేస్ 2లో గురువారం రాత్రి కట్టడి ముట్టడి (కార్డన్ సెర్చ్) చేపట్టారు. ఈ తనిఖీల్లో సివిల్ పోలీస్, ఏఆర్ పోలీస్, ట్రాఫిక్, ఎస్‌ఓటీ, సీసీఎస్, ఉమెన్ సేఫ్టీ అందరు కలిసి 280 మందితో 620 ఇండ్లలో సోదాలు చేపట్టగా 1884 మంది వ్యక్తులను తనిఖీలు చేసిన్నట్లు డీసీపీ కోటిరెడ్డి తెలిపారు. కాగా 37 ఏలాంటి ఆధారాలు లేకుండా ఉన్న వాహనాలు, 63 అక్రమంగా రీఫిల్లింగ్ చేస్తున్న సిలిండర్లు, 300 గుట్కా ప్యాకెట్లు, రెండు హుక్కా పాట్స్, 74 లీటర్ల లిక్కర్‌ను సీజ్ చేసి రౌడీషీటర్, ఇద్దరు సస్పెక్ట్‌లతో పాటు ఇద్దరు గంజాయి విక్రయదారులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు 332 వాహనాలను తనిఖీలు చేయగా వాటిపై రూ.2 లక్షల 44 వేలు పెండింగ్ చలాన్ల ద్వారా సుమారు 1 లక్షా 4 వేల చలాన్లను వసూలు చేసిన్నట్లు తెలిపారు. చేపట్టిన వాహనాల తనిఖీల్లో ఈ ప్రాంతంలో అత్యధికంగా ఇతర రాష్ట్రాలైన జార్ఖండ్ నుండి 150 మంది, బీహార్‌కు చెందిన 330 మంది, ఉత్తరప్రదేశ్ నుండి 282 మంది, కర్ణాటక నుండి 180 మంది, ఒరిస్సా 175 మంది, ఇతరులు 107 కాగా స్థానికులు 400 మంది ఉన్నట్లు గుర్తించారు.

## కేంద్ర కారాగారాల్లోని డి అడిక్షన్ సెంటర్ల సిబ్బందికి శిక్షణ ప్రారంభం



శిక్షణా శిబిరాన్ని ప్రారంభిస్తున్న జైళ్ల శాఖ డిజి డాక్టర్ సౌమ్య మిశ్ర

**సైదాబాద్, జులై 31 ప్రభాతవార్త:** తెలంగాణా జైళ్ల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నాలుగు కేంద్ర కారాగారాల్లో ప్రారంభం కానున్న డి అడిక్షన్ సెంటర్లకు రిక్రూట్ అయిన సిబ్బందికి చంచల్‌గూడలోని సికా కార్యాలయంలో శిక్షణ శిబిరాన్ని జైళ్ల శాఖ డిజి డాక్టర్ సౌమ్య మిశ్ర గురువారం ప్రారంభించారు. సిబ్బందికి నెల రోజుల పాటు శిక్షణను ఇవ్వనున్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ నుండి ఈ కార్యక్రమానికి నిధులు అందిస్తున్నారు. శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం డిజి సౌమ్య మిశ్ర మాట్లాడుతూ తెలంగాణా జైళ్లు ఖైదీల శిక్ష కేంద్రాలుగా గాకుండా సంస్కరణ కేంద్రాలుగా ఉన్నాయని అన్నారు.కార్యక్రమంలో జైళ్ల శాఖ ఐజి ఎన్.మురళి బాబు, సికా ప్రిన్సిపాల్ ఎస్.శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## మహంకాళీ,ఈదమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**నాచారం జులై 31 ప్రభాతవార్త :**

ఉప్పల్ లోని మహంకాళీ అమ్మ, ఈదమ్మ ఆలయాలలో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.బోనాలను పురస్కరించుకొని గురువారం ఉద యాన్నే అమ్మవార్లను రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మహంకల్లమ్మ ,ఇదమ్మ దేవాలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తెల్లరేషన్ కార్డుల పంపిణీ నిరంతరం ప్రక్రియ : ఎమ్మెల్యే శ్రీగణేష్



రేషన్ కార్డుల పంపిణీ ఏర్పాట్లపై లీప్యాలెస్‌ను పర్యవేక్షిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్,జూలై 31 ప్రభాతవార్త:** దారిద్రరేఖకు దిగువనున్న నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరంతరం ప్రక్రియగా కొనసాగుతుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. గురువారం ఆయన బాలంరాయిలోని లీ ప్యాలెస్‌లో రెవెన్యూ,సివిల్ సప్లయ్, కాంగ్రెస్ ముఖ్య నేతలతో సమావేశమైయ్యారు. శుక్రవారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని నిరుపేదలకు తెల్ల రేషషన్ కార్డులు జారీ చేసేందుకు బాలంరాయిలోని లీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసే పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి అర్హులైన లబ్దిదారులకు తెల్ల రేషన్ కార్డులు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోనె ్మంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, సివిల్ సప్లయ్ అధికారులు ఛాముండేశ్వరి,క్రిష్ణ వేణి, తహశీల్దార్లు బిక్షపతి (తిరుమలగిరి), పాండు నాయక్ (సికింద్రాబాద్), గణేష్ దేవాలయం చైర్మన్ ప్రభాకర్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నేతలు చిర్రబోయిన సంతోష్ యాదవ్,ముప్పిడి మధుకర్, బల్వంత్‌రెడ్డి, మారుతీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల అభివృద్ధికి కృషి : బానుక నర్మధ



4వ వార్డు క్రిష్ణపురి కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న కంటోన్మెంట్ బోర్డు మెంబర్ బానుక నర్మధ

**కంటోన్మెంట్,జూలై 31 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ సహాయ సహకారాలతో కృషి చేస్తున్నామని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ తెలిపారు. గురువారం 4వ వార్డులోని క్రిష్ణ పురి కాలనీలో 17 లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణం పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్మధ మాట్లాడుతూ కంటోన్మెంట్‌లోని వివిధ బస్తీలు, కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సచిన్, విజయానంద్, టోపీ శంకర్,రాజ్ మల్లేశ్, రాజేందర్, భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు



వెలమ గదుల సముదాయము ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**కెపిహెచ్బి కాలనీ, జూలై 31, ప్రభాతవార్త**

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. స్వామివారి కృప పట్ల ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేకంగా భగవంతుని ఆశీస్సులు కోరారు. అనంతరం శ్రీశైలంలో నూతనంగా నిర్మించిన వెలమ గదుల సముదాయము ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, కొండల రావు తదితరులు పాల్గొని దాతలను సత్కరించి సన్మానించారు.

## భావితరాలకు స్వేచ్ఛా వాయువును అందజేద్దాం - ఎమ్మెల్యే కెపి.వివేకానంద



వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద

**కొంపల్లి, జూలై 31, ప్రభాతవార్త**

చెట్లను నాటి వాటిని పరిరక్షి ంచి, భావితరాలకు స్వేచ్ఛా వాయువును అందజేద్దామని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పిలుపునిచ్చారు. గురువారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ ఏ.పీ.హెచ్.బి కాలనీలోని జిహెచ్ఎంసీ పార్క్ 1 లో ఏ.పీ.హెచ్.బి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అటవీశాఖ వారు ఏర్పాటుచేసిన వన మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై చెట్లను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భావితరాలకు స్వేచ్ఛా వాయువును అందించేందుకు ప్రతీ ఒక్కరూ చెట్లను నాటడమే కాదు, వాటిని పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, డీసీ నర్సి ంహా, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రఘువీర్ రెడ్డి, హార్టికల్చర్ యూబీడీ దివ్య, సీఐ నరసింహ రాజు, ఏ.పీ.హెచ్.బి కాలనీ వాసులు ఎర్వ సాయికిరణ్ (బంటి), భాష, జగన్, రత్తయ్య, రమణయ్య, సుధాకర్ రావు, వెంకట్ రెడ్డి, ఓం ప్రకాష్, స్థానిక నాయకులు ఎర్వ శంకరయ్య, సుధాకర్, ఓంకార్ రెడ్డి, క్రాంతి యాదవ్, కార్తీక్ గౌడ్, సతీష్ గట్టోజీ, తారక రాణి, ఈశ్వరి, బాలు నేత, కొండ శ్రీను, గౌస్, అల్లావుద్దీన్, కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు కిట్లు పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న చంద్ర మోహన్

**కొంపల్లి, జూలై 31, ప్రభాతవార్త**

కొంపల్లి పురపాలక సంఘ కార్యాలయములో ప్రత్యక అధికారి ఎ చంద్ర మోహన్ చేతుల మీదగా గురువారం కొంపల్లి పురపాలక సిబ్బందికి బట్టలు, సబ్బులు, బూట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి, తిరుపతి, ఆర్ఐ రాజు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ బి. జానీ, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రాఘవాచారి, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికై కాంగ్రెస్ ప్రభుత్వం కృషి : అంజన్‌కుమార్ యాదవ్

**ముషీరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:**

దేవాలయాల సమగ్రాభివృద్ధికై కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. అంజన్ కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. గురువారం దోమలగూడలోని హనుమాన్ దేవాలయంలో నూతన కమిటీ నియామకం జరిగింది. నూతన కమిటీ చైర్మన్‌గా కే.ఆర్.కే. ప్రసాద్, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులుగా ఆర్.రాము, వై.కృష్ణ, జే.పరమేశ్వర్, ఆర్.వెంకట్‌రెడ్డి, సలంద్రి శివకుమారయాదవ్, కే.మంజుల రాణి, జే.మహేందర్‌లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అంజన్ కుమార్ దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సురేఖ, ఈవో దేవనాధంలతో కలసి నూతన కమిటీ చైర్మన్‌కు, సభ్యులకు నియామక పత్రాలు అందచేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులతో ప్రమాణం చేయించి, వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్ మాట్లాడుతూ దేవాలయ నూతన పాలక మండలి సభ్యులు రాజకీయాలకు అతీతంగా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎ అండ్ బీ బ్లాక్ అధ్యక్షులు వి.డి.కృష్ణ, అంజి యాదవ్, వివిధ డివిజన్‌ల అధ్యక్షులు పోతరాజు భాస్కర్, అభిషేక్ కెనడి, పెండం శ్రీనివాస్‌యాదవ్,



నూతన చైర్మన్‌కు నియామక పత్రాలు అందచేస్తున్న మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్

తిరుమల్‌రావు, మాజీ కార్పొరేటర్‌లు కల్పనా యాదవ్, టి.రవీందర్, వివిధ దేవాలయాల చైర్మన్‌లు మారిశెట్టి నర్సి ంగ్ రావు, జానకి సుధాకర్, మేడి సురేష్, స్థానిక కాంగ్రెస్ నేతలు ఎన్.అంజిరెడ్డి, జి.ఎన్.కేశవ్, డి.వెంకటేష్, జయేందర్ బాబు, యాదగిరిగౌడ్, బాబ్జి, శీలం సత్యనారాయణ, సంగిరెడ్డి శ్రీధర్‌రాజ్, ధర్మేందర్, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షులు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, బీజేపీ నేతలు జి.వెంకటేష్, పరిమళ్‌కుమార్, దిలీప్‌యాదవ్, బీఆర్ఎస్ నేతలు ఎం.రాంచందర్, కల్యాగోపి, దశరథ్, రాజశేఖర్‌గౌడ్, ఎన్.డి.సాయి కృష్ణ, అర్చకులు అల్లం ప్రభు భక్తులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి మెడలో మంగళసూత్రం చోరీ

**కెపిహెచ్‌బి కాలనీ, జూలై 31, ప్రభాతవార్త**

నడుచుకుంటూ వెళుతున్న వృద్ధురాలిని ఇద్దరూ వ్యక్తులు కారులో అడ్డగించి బంగారు మంగళసూత్రాన్ని అపహరించుకుపోయిన సంఘటన కెపిహెచ్బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కెపిహెచ్బి కాలనీలోని భువన్ విజయ గ్రౌండ్ వద్ద నివాసముంటున్న రాజమౌళి భార్య చింత శ్యామల (70) గురువారం ఉదయం 06:20 గంటలకు తన ఇంటికి సమీపంలో ఉన్న బాలాజీ మిల్క్ షాపులో పాల ప్యాకెట్ కొనడానికి నడుచుకుంటూ వెళుతోంది. ఆమె పాల దుకాణం వైపు నడుస్తుండగా వెనుక నుండి నీలిరంగు కారు ఆమెను సమీపించింది. కారులో ఇద్దరు తెలియని పురుషులు కూర్చుని ఉన్నారు. తరువాత కారు నుండి బయటకు వచ్చిన ఓ వ్యక్తి ఒక కాగితం తీసి ఆమెకు చూపించి హిందీ భాషలో చిరునామా అడిగాడు. అప్పుడు ఆమె తనకు హిందీ తెలియదని అతనికి సమాధానం ఇచ్చి ముందుకు సాగింది. ఇంకా వారు ఆమెను వెంబడించి, ఆమె దగ్గర తమ కారును ఆపగా, ఒక వ్యక్తి కారు నుండి దిగి మళ్ళీ కాగితం తీసి, చిరునామా అడుగుతున్నట్లు నటించి ఆమెను కిందకు తోసేశాడు. అదే సమయంలో అతను ఆమె మంగళసూత్రాన్ని లాక్కొని కారులో పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. పోగొట్టుకున్న బంగారు గొలుసు బరువు దాదాపు 50 గ్రాములు ఉంటుందని బాధితులు తెలిపారు. ఈ మేరకు కేపీహెచ్బీ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జనహిత పాదయాత్రకు తరలిన కాంగ్రెస్ నాయకులు



యాత్రకు బయలుదేరుతున్న నాయకులు

**నిజాంపేట్, జూలై 31, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ల నేతృత్వంలో రంగారెడ్డి జిల్లా, పరిగి నియోజకవర్గం నుండి వర్ధన్నపేట్ వరకు గురువారం జనహిత పాదయాత్ర ప్రారంభోత్సవ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డిల ఆధ్వర్యంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పాదయాత్రకి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, యువజన నాయకులు, మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ అభిమానులు భారీఎత్తున తరలి వెళ్లారు.

## కాంగ్రెస్ పాదయాత్రకు తరలిన బండి రమేష్...



పాదయాత్రకు బయలుదేరుతున్న బండి రమేష్

**కెపిహెచ్బి కాలనీ, జూలై 31, ప్రభాతవార్త**

పరిగి నియోజకవర్గంలో టిపిసిసి ఆధ్వర్యంలో తలపెట్టిన కాంగ్రెస్ పార్టీ పాదయాత్రకు కూకట్‌పల్లి నియోజకవర్గం నుండి టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు. ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సంయుక్తంగా చేపట్టిన పాదయాత్ర విజయవంతం చేసేందుకుగాను పరిగి నియోజకవర్గానికి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో బండి రమేష్ కలిసి బయలుదేరి వెళ్లారు.

## పేదలకు అండగా అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం

**నిజాంపేట్, జూలై 31, ప్రభాతవార్త**

గౌలిదొడ్డి బసవతారక నగర్‌లోని గుడిసెలు కూలగొట్టిన వివాదాల్లో భాగంగా అక్కడికి వచ్చిన రౌడీలని కొట్టారని 56 మంది పేద ప్రజల మీద నాన్ బెయిలబుల్ కేసులు పెట్టడం జరిగింది. అలా పెట్టిన కేసులు ఫాల్స్ కేసులుగా ప్రూవ్ చేసి వాళ్ళందర్నీ కూడా గురువారం జైలు నుంచి బయటకు తీసుకు రావడం జరిగింది. ఆ పేదలకు అండగా నిలబడిన అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మెడిటేషన్ మాస్టర్ కుంచపు రమా, లాయర్ అగిరప్ప, కొల్లూరి భరత్, అనిల్, జంగయ్య అందరూ కలిసి వాళ్ల జైలు నుంచి బయటకు వచ్చిన సందర్భంగా స్వీట్లు పంచుకోవడం క్రాకర్స్ కాల్చి జైలు నుంచి వచ్చిన వాళ్లకు అందరికీ సన్మానం చేయడం జరిగింది. ఈ కేసులో ముఖ్యపాత్ర వహించిన గచ్చిబౌలి సీఐని కలిసి ఇకమీదట ఇలాంటి ఫాల్స్ కేసులు పెట్టడం సరికాదని గట్టిగా తగిన సమాధానం చెప్పడం జరిగింది.

## రామకృష్ణ హట్స్ బస్తీ సమస్యల పరిష్కారానికై చర్యలు

### అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



బస్తీ కమిటీ నాయకులను అభినందిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**ముషీరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** బాగ్ అంబర్‌పేట్ డివిజన్‌లోని, రామకృష్ణ హట్స్ బస్తీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హామీ ఇచ్చారు. గురువారం బస్తీ సమస్యలపై రామకృష్ణ హట్స్ బస్తీ సంక్షేమ సంఘం నూతన కమిటీతో కలసి చర్చించారు. బస్తీలో కమ్యూనిటీహాల్ నిర్మాణం పూర్తి చేయాలని, సీసీ కెమేరాలు ఏర్పాటుచేయాలని, బస్తీలో సీసీ రోడ్డు వేయాలని కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందచేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షులు డి.వెంకటయ్య, ఉపాధ్యక్షులు జి.రాములు, వై.పర్వతాలు, సహాయ కార్యదర్శి పి.నాగేంద్ర, కోశాధికారి ఎస్.కాశి, నాగరాజు, రామకృష్ణ, బాలపీరు, శివగణేష్, రవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## లంగర్ హౌస్ గ్రంథాలయాన్ని తరలిస్తే సహించేది లేదు : ఉదయ్ కుమార్



లంగర్ హౌస్ గ్రంథాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న స్థానిక బస్తి నేతలు

**మెహిదీపట్నం, జులై 31, ప్రభాతవార్త :**

లంగర్ హౌస్ లోని గ్రంథాలయాన్ని కార్వాన్ కు తరలించడానికి విరమించుకోవాలని కోరుతూ గురువారం స్థానిక బస్తీ నేతలు గ్రంథాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపి సీనియర్ నాయకులు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ... లంగర్ హౌస్ లో ఉన్నటువంటి గ్రంథాలయం పురాతనమైనదని, ఇది నేటి వరకు ఎంతో మంది యువతీ యువకులకు నిరుద్యోగులకు స్థానికులకు అనేక విధాలుగా ఉపయోగపడిందని తెలిపారు. జ్ఞాన సముపార్జనలో గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని వాటిని కాపాడుకోవాల్సి న బాధ్యత మనందరిపై ఉందన్నారు. లంగర్ హౌస్ లోని పురాతనమైన గ్రంథాలయాన్ని గతంలో అనేక పోరాటాలు చేసి సాధించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ఇలాంటి గ్రంథాలయాన్ని కార్వాన్ కు తరలించాలని అధికారులు సలహాలు చేయడం మంచిది కాదన్నారు. గ్రంథాలయ అభివృద్ధి కోసం నిధులను విడుదల చేసి అభివృద్ధి చేయాలని కోరారు. కార్వాన్ కు తరలించే ప్రయత్నాన్ని అధికారులు విరమించుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో స్థానిక బస్తి పెద్దలు కృష్ణ యాదవ్, ఇంద్రసేనారెడ్డి, ఆనంద్, అర్బన్, చంటిబాబు, సతీష్ శ్రావణ్, దొమ్మటి శ్రీకాంత్ రావు, గంప సతీష్ లు పాల్గొన్నారు.

## మాజీ గవర్నర్ దత్తాత్రేయకు ఆత్మీయ సన్మానం



దూల్‌పేటలో మాజీ గవర్నర్ దత్తాత్రేయతో బిజెపి నాయకులు

**అఫ్జల్‌గంజ్,జూలై 31ప్రభాతవార్త:**

బిజెపి పార్టీలో కష్టపడి పని చేసే నాయకులకు,కార్యకర్తలకు తప్పకుండాగుర్తింపు లభిస్తుందని మాజీ గవర్నర్ దత్తాత్రేయ అన్నారు.ఇటీవల హర్యానా గవర్నర్‌గా పదవి కాలం ముగిసిన విషయం తెలిసిందే.గోషామహల్ నియోజకవర్గంలోని బిజెపి సీనియర్ నాయకులు లక్ష్మన్‌సింగ్‌జమేధార్ నివాసంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు.ఈసందర్భంగా దత్తాత్రేయను బిజెపి సీనియర్ నాయకులు లక్ష్మన్‌సింగ్ జామేదార్,గొల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు టి.ఉమామహేంద్ర,గోషామహల్ డివిజన్‌కు చెందిన శంకర్‌లాల్‌యాదవ్,నర్సి ంహ్మాకురుమ తదితరులు శాలువ సన్మానించారు.ఈసందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కలిసికట్టుగా బిజెపి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేస్తే తప్పకుండా అధికారంలోకి వస్తుందని జ్యోసం చెప్పారు.ఈకార్యక్రమంలో బిజెపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్‌లో గ్రీన్ కలర్ డే సెలబ్రేషన్స్




**జీడిమెట్ల, జూలై 31, ప్రభాతవార్త**

టీవిఆర్ మోడల్ హైస్కూల్ అపురూప కాలనీ నందు టీవిఅర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎల్కేజీ, యూకేజీ గ్రీన్ కలర్ డే నిర్వహించారు. డైరెక్టర్ టి. వంశీకృష్ణ రెడ్డి మాట్లాడుతూఆషాడ, శ్రావణ మాసాలలో పచ్చని చెట్లు చిగురించి ప్రకృతి కనుల విందు చేస్తుందని, అలాంటి ప్రకృతి నుండి మనకు లభించే బొప్పాయ, సీతాఫల, బత్తాయి వంటి పండ్లు కాయలు తినడం వల్ల జరిగే ఆరోగ్య లాభాలను తరగతి గదిలో నేర్పించడం జరిగింది. అదేవిధంగా కూరగాయలకు అనుకూలమైన వాతావరణం ఆకుపచ్చదనాన్ని నిండుగా వెదజల్లే ప్రకృతి మానవాళికి ప్రాణవాయువును అందించ్నడ, ఇవన్నీ కూడా మానవ జీవితానికి అత్యంత ముఖ్యమైనటువంటివి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కేజీ, యూకేజీ విద్యార్థిని విద్యార్థులు ప్రీ ప్రైమరీ అధ్యాపక బృందం, ప్రిన్సి పల్ జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్‌లో మాలలకు న్యాయం చేయాలి: మాల జెఎసి డిమాండ్

**గోషామహల్,జూలై 31ప్రభాతవార్త:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసి రిజర్వేషన్‌లో న్యాయం జరిగే విధంగా చూడాలని రాష్ట్ర మాల సంఘాల జె.ఎ.సి ప్రతినిధులు కలిసి వినతి పత్రం అందచేశారు.రాష్ట్రస్థాయి మాల సంఘం జె.ఎ.సి చైర్మన్ డాక్టర్ మందాల బాస్కర్ ,గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జె.ఎ.సి చైర్మన్ బేరా బాలకిషన్,చెరుకు రామచందర్‌లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణలో గ్రూపు3 గా విభజించి 26 మాల కులాలకు చెందిన వారిని 22వ రోస్టర్ పాయింట్ వలన విద్యా,ఉద్యోగ రంగంలో నష్టం జరుగుతుందన్నారు.వారికి 22లోపు రెండు రోస్టర్ పాయింట్లు కేటాయించాలని వారు డిప్యూటి సిఎం బట్టి మల్లు విక్రమార్కను కలిసి విన్నవించారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 40లక్షల మంది మాలసమాజానికి అన్యాయం జరిగితే చూస్తు ఊరుకునేదిలేదన్నారు.కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఓట్లు వేస్తేమాల సమాజానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు .కేవలం తమఉనికి కోసం రాజకీయ పార్టీలను కలుస్తామన్నారు.విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.తెలంగాణ మాల విద్యార్థి జె.ఎ.సి చైర్మన్ మాదాసు రాహుల్,వైస్ చైర్మన్ నరిసింహరావు,ప్రణయ్‌కుమార్‌లు మాట్లాడుతూ 26 కులాలకు 20లోపు అన్ని సామాజిక వర్గాలకు కేటాయించిన విధంగా మాకు కూడా రెండు రోస్టర్ పాయింట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రం అందచేస్తున్న దృశ్యం

## ఢిల్లీలో జరగనున్న నిరసనలకు సంపూర్ణ మద్దతు..

### ఉద్యోగ, ఉపాధ్యాయ విద్యార్థి విద్యావంతుల ఐక్యవేదిక

**హైదరాబాద్, జులై 31,ప్రభాతవార్త:**

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషికి తాము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఉద్యోగ ఉపాధ్యాయ విద్యార్థి విద్యావంతుల జేఏసీ పేర్కొంది. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ నేతలు దేవరకొండ సైదులు, కిరణ్ కుమార్, సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు న్యాయం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని చెప్పారు. రిజర్వేషన్ల సాధనకు చివరి అడుగులు వేస్తున్న వేళ తామంతా ప్రభుత్వానికి అండగా ఉండాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఢిల్లీలో ఈనెల 5 6 7 తేదీలలో జరగనున్న వివిధ నిరసన కార్యక్రమాల్లో తాము సైతం పాల్గొంటున్నట్లు చెప్పారు. బీసీల స్థితిగతులను అధ్యయనం



ప్రెస్‌క్లబ్‌లో అభివాదం చేస్తున్న సైదులు, కిరణ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఇక్కడి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తూ ఉండడం హర్షనీయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్ ను తక్షణమే నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న రాములు, కోల జనార్ధన్, డాక్టర్ శివ ముదిరాజ్, మహేష్ గౌడ్, ప్రశాంత్, యాద నాగేశ్వరరావులతోపాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారిత, అభివృద్ధి పై బాచుపల్లి పోలీసుల అవగాహన సదస్సు




సదస్సులో పాల్గొన్న మహిళలు, పోలీసు అధికారులు

**కొంపల్లి, జూలై 31, ప్రభాతవార్త :**

మహిళా సాధికారిత, అభివృద్ధి అవగాహన సదస్సు గురువారం నిజాంపేట మున్సి పల్ కార్పొరేషన్ భవ్యస్ ఆనందం గేటెడ్ కమ్యూనిటీలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పోలీసులు, ఉమెన్స్ సేఫ్టీ వింగ్స్, మహిళా సాధికారిక, అభివృద్ధి సంస్థ నిర్వాహకులు స్థానిక మహిళలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రధానంగా గృహ హింస, కుటుంబ కలహాలు రాకుండా సూచనలు, ఒకవేళ తలెత్తితే పరిష్కారాల విషయమై మహిళలకు అవగాహన కల్పించారు. సమాజంలో పెరిగిపోతున్న సైబర్ క్రైమ్స్ పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఏస్పి భాస్కర్ రెడ్డి, డాక్టర్ మోదులే, బాచుపల్లి ఎస్సై రాజశేఖర్ రెడ్డి, బాచుపల్లి ఎస్సై సంధ్య, ప్రోగ్రాం మేనేజర్ వి అనూష, (సి డి ఈ డబ్ల్యూ సెంటర్), భవ్యస్ ఆనందం నిర్మాణ సంస్థ నుండి సీతారాం, భవ్యస్సు ఆనందం అసోసియేషన్ అధ్యక్షురాలు రమణి, బాచుపల్లి సిడిఈడబ్ల్యూ ఫ్యామిలీ కౌన్సి లింగ్‌కు చెందిన అధికారులు, సిబ్బంది, బాచుపల్లి పోలీసులు, భవ్యస్ ఆనందం కమ్యూనిటీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలు కలిసి మెలిసి ఉత్సవాలు జరుపుకుంటున్నారు



టిపిసిసి కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డికి పురస్కారాన్ని ప్రధానం చేస్తున్న దృశ్యం

**చార్మినార్,జూలై 31 ప్రభాతవార్త :**

పాతబస్తీకి చెందిన టిపిసిసి కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డికి మహాకాళి మహేష్ గౌడ్ బోనాల ఉత్సవాల విశిష్ట పురస్కారం లభించింది.శ్రీ మహాకాళి మహేష్ గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు అరవింద్ కుమార్ గౌడ్,లాల్ దర్వాజ సింహవాహిని శ్రీ మహంకాళి ఆలయం కమిటి చైర్మన్ మారుతి యాదవ్‌లు కలిసి టిపిసిసి కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డికి మహాకాళి మహేష్ గౌడ్ బోనాల ఉత్సవాల విశిష్ట పురస్కారాన్ని ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కలిసి మెలిసి ఉత్సవాలను జరుపుకుంటున్నారని తెలిపారు.టిపిసిసి కార్యదర్శి నర్సింహ్మా గౌడ్‌తో పాటు పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు.




ఆరాంఘర్ చౌరస్తాలోని గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో సిఎస్ఎం ఫౌండేషన్ మరియు తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్తమ విద్యార్థి అభినందన సభకు అతిధిలుగా హాజరైన రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## సిఎం తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతలు : రవీందర్ ముదిరాజ్



రవీందర్ ముదిరాజ్

**జీడిమెట్ల, జూలై 31, ప్రభాతవార్త**

రాష్ట్రంలో హైదరాబాదులో విచ్చలవిడిగా నాణ్యతలేని కవర్లు వాడడం వల్ల అట్టి కవర్లు ఇస్తరాకులు మోరీల్లో డ్రైనేజీల్లో నుండి హైదరాబాద్ వర్షం వచ్చినప్పుడు మునిగిపోతుందని, సీఎం దీనిపై నిర్ణయం తీసుకున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలయజేస్తున్నామని కోల రవీందర్ ముదిరాజ్ పర్యావరణ ప్రేమికుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ తయారీదారులపై కఠిన నిర్ణయాలు తీసుకోవాలని కంపెనీ యజమానులకు జైలు శిక్ష విధించే విధంగా చట్టం తీసుకురావాలని కోరారు. దీనితో పర్యావరణమే కాకుండా ప్రజల ఆరోగ్యాలు చెడిపోయి క్యాన్సర్ వివిధ రోగాలకు గురి అవుతున్నారని ప్రముఖ డాక్టర్ నాగేశ్వరరావు చెప్పడం కూడా మనం పేపర్లో చదివే ఉన్నామని తెలిపారు. ఈ నిర్ణయానికి కట్టుబడి ఉండి ప్రజలను అవగాహన కల్పిస్తూ పాఠశాలల్లో మందిరాల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోల రవీందర్ ముదిరాజ్ పర్యావరణ ప్రేమికుడు సూచించారు. దీనివలన గ్రామ రైతులు మోదుగ, అరటి మొక్కలు, పెంచడంతో వారికి ఉపాధి లభిస్తుందన్నారు. ప్లాస్టిక్‌ని నివారిస్తే గోమాత, జలమాత, భూమాతాను కాపాడిన వారము అవుతామన్నారు.


# CLASSIFIEDS

వార్త VAARTHA CLASSIFIEDS

## CHANGE OF NAME

★ I, Rajeshwari Molugu W/o. Praveen M, R/o. Kavadiguda, Hyderabad Changed my name as P. Pappi Alias Rajeshwari Molugu for all purposes.

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

సంక్షిప్త నిట్ నెం. 23/SE (M)/Sec-bad Zone/GHMC/2025-26 తేది: 31.07.2025
క్ర.సం.1. నిట్ నం. పైన పేర్కొన్నది. పనుల సంఖ్య: 02 పనులు. అంచనా సొమ్ము (రూ.లక్షలలో) రూ. 295.50. మొత్తం : 02 పనులు. రూ.295.50. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: తేది: 01.08.2025 మ.1.00గం. బిడ్ దాఖలు ముగింపు తేదీ, సమయం : తేది: 07.08.2025 మ.1.00గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నం: SE, సికింద్రాబాద్ జోన్, GHMC, 9963550657. తదుపరి వివరాలు https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, సికింద్రాబాద్ జోన్, GHMC.
DIPR.NO.5828-PP/CL/ADVT/1/2025-26 తేదీ: 31.07.2025

IN THE HON'BLE COURT OF II ADJ-CUM- I ADDL MSJ -CUM- II SPL SESSIONS JUDGE FOR FAST TRACKING THE CASE RELATING TO ATROCITIES AGAINST WOMEN-CUM-FAMILY COURT, MEDCHAL MALKAJGIRI DISTRICT COURT AT KUSHAIGUDA
G.W.O.P NO. 55 OF 2025

Between
1. Mahiraa, D/o Late Avantika Patel, aged about 12 yrs, Being represented by her legal guardian Hemangini Prakash patel, aged about 70 yrs, Occ: Household, R/o. Nandwana Brahman Boarding, old Jagnath Plot, Street No. 3/5, Yagnik Road, Rajkot.
2. Hemangini Prakash Patel, aged about 70 yrs, Occ: Household, R/o. Nandwana Brahman Boarding, old Jagnath Plot, Street No. 3/5, Yagnik Road, Rajkot. ...PETITIONERS
AND
1. Thasidhar, Malkajgiri, Medchal Malkajgiri District.
2. TO WHOM SO EVER CONCERNED ...RESPONDENTS

NOTICE TO WHO SO EVER IS CONCERNED AND RESPONDENT

Please take Notice, that the above case is filed by the Petitioners praying to grant permission to the Petitioner No.1 to sell the minors share in "A" & "B" Scheduled Immovable Property filed under Section 8 of Hindu Minority and Guardianship Act. Therefore, if any person/s has/have objection/s, they may appear before this Court on 22/09/2025 at 10:30A.M. either in person or through an Advocate, duly instructed by any concerned along with relevant documentary evidence, failing which the matter will be decided on merits.

//By Order of the Court//
Sd/- BOKARO SAPNA REDDY
ADVOCATE
PLOT NO. 481C, ROAD NO. 86, JUBLIEE HILLS, HYDERABAD.
Mobile No. 9010000650

IN THE COURT OF HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-I AT: HYDERABAD.
SA No. 136 OF 2024

BETWEEN:
Sri. Phanideep Addanki ...Applicant
AND
Indian Overseas Bank
Rep. by its Authorized Officer & others ...Respondents

To: Respondents No: 4 To 6
4. Mr. Thippala Praven Kumar, Gender:Male, S/o Thippala Kondalah, Aged about not known, R/o H. No. 30-265/8/5/1/403, Sri Balaji Towers, Venkateshwara Nagar, Old Safilguda, Hyderabad- 500 047 and also at Sri Vagdevi Yarn Traders, 6-3-853/109, Meridian Plaza, Beside Lal Bungalow, Ameerpet,Hyderabad-500 016.
5. Mr. Mankena Vamshi Kiran, Gender:Male, S/o Not Known, Aged about not known, R/o H. No. 30-265/8/5/1/403, Sri Balaji Towers, Venkateshwara Nagar, Old Safilguda, Hyderabad- 500 047 and also at Sri Vagdevi Yarn Traders, 6-3-853/109, Meridian Plaza, Beside Lal Bungalow, Ameerpet, Hyderabad-500 016.
6. Mr. Sk. Yakub Ali, S/o Masthan Ali, Gender : Male, Aged about 58 years, Occ : Govt. Employee, R/o H. No. 1-4-96/A, S N Colony, RC Puram, Hyderabad-502 032.

It is informed to you, that my client above named applicant filed the above SA No.136 of 2024 before the Hon'ble Debt's Recovery Tribunal-I, Hyderabad against you and the same was posted on 07-08-2025 and the Hon'ble Tribunal directed to serve the notice to you. This is for your information and notice for your appearance. If you do not appear on that day i.e., 07-08-2025 the matter will be decided on merits.

Hence this Notice
D.RAGHAVULU, ADVOCATE
# H.No. 2-19-55/1, Plot No. 107, Road No. 1, Street No. 8, Kalyanapuri, Uppal, Hyderabad 500013, Cell 9247362430
Place: Hyderabad Date: 18-07-2025

## విద్యార్థులు తమ లక్ష్య సాధన కోసం కృషి చేయాలి

**- ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి**



ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు తదితరులు

**మలక్ పేట ,జూలై 31, ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమశిక్షణ, అంకుటిత దీక్షతో తమ లక్ష్యసాధన కోసం కృషి చేయాలని మలక్ పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. విజయలక్ష్మి పేర్కొన్నారు. మలక్ పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న విజయలక్ష్మి గురువారం పదవి విరమణ చేస్తున్న సందర్భంగా పాఠశాల ఆవరణలో పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పదవి విరమణ చేస్తున్న ప్రధాన ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి దంపతులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పుష్ప గుచ్ఛాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని, మంచి వారితో స్నేహం చేయాలని సూచించారు. పదవి విరమణ చేసినప్పటికీ విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి నగర్‌లో కార్పొరేటర్ పర్యటన



**మల్కాజిగిరి జూలై 31,ప్రభాతవార్త :** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ఎన్ఎండిసి కాలనీ మరియు అనంత సరస్వతి నగర్ లో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అధికారులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా స్థానికులు సెంటర్ డ్రైనేజీ సిస్టమ్ కలవాలని మరియు పెండింగ్ ఉన్న రోడ్డు పూర్తి చేయాలని కోరారు. వెంటనే స్పందించి అధికారులతో కలిసి పరిశీలించి త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ దివ్య జ్యోతి, వాటర్ వర్క్స్ మేనేజర్ తేజస్విని, వర్క్ ఇన్స్పెక్టర్ రజినీ కాంత్ కాలనీవాసులు సిక్కా ప్రభాకర్ గౌడ్, యాదగిరి, సత్తయ్య గౌడ్, ఇంద్రసేనరెడ్డి, ఐనర్ కుమార్, హరీష్, ఓరుగంటి రమేష్, మల్లేష్ సుబ్రహ్మణ్యం, రవీంద్ర నాథ్ రెడ్డి, మల్లికార్జున రాజు, వెంటటరత్నం, రాధా, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు, ఉమేష్ సింగ్, తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ పనులను వెంటనే చేపట్టాలి

**: ఎమ్మెల్యే అహ్మద్ బలాల**



అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్ పేట ,జూలై 31, ప్రభాతవార్త:** పెండింగ్ పనులను వెంటనే చేపట్టాలని మలక్ పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బాలల పేర్కొన్నారు. అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే బలాల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజ్ఞ, వెంకన్న, మల్లికార్జున్, కార్పొరేటర్లు సలాం షాహిద్, మినాజుద్దీన్, నాయకులు అబ్రార్, సైఫుద్దీన్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి సిబ్బంది కృషి

**- డిపో మేనేజర్ సమత**



సిబ్బందికి ప్రగతి చక్ర అవార్డులను అందజేస్తున్న డిపో మేనేజర్ సమత తదితరులు

**మలక్ పేట ,జూలై 31, ప్రభాతవార్త:** ఆర్టీసీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సంస్థ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని డిపో మేనేజర్ సమత పేర్కొన్నారు. దిల్ షుక్ నగర్ డిపోలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో సిబ్బందికి ప్రగతి చక్ర అవార్డులను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే, జూన్ నెలలో ఉత్తమ సేవలందించిన 6 మంది సిబ్బందికి ఉత్తమ ఈపీకే అవార్డులను అందజేయడం జరిగిందని వివరించారు. అదేవిధంగా సేల్స్ లో ముగ్గురికి అవార్డులను ఎంపిక జేయడం జరిగిందని తెలిపారు. మే, జూన్ నెలలో మొత్తం 17 మంది సభ్యులకు నగదు అవార్డులను అందజేయడం జరిగిందని వివరించారు. అవార్డులు తీసుకున్న వారికి ఆమె అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి : లచ్చిరెడ్డి



మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి.

వనస్థలిపురం. జూలై. 31. ప్రభాతవార్త బి. యన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి. యన్ రెడ్డి నగర్ మెయిన్ రోడ్డు ట్రూ వాల్యూ డివైడర్ వద్ద చెట్ల మొక్కలను బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ సృష్టిలో స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛ మైన నీరు. అటువంటి గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలి అంటే కచ్చితంగా మొక్కలు అనేవి అధికంగా నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి. ఎన్. రెడ్డి నగర్ దేవి పోచమ్మ ఆల య చైర్మన్ ప్రదీప్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు పవన్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ మరియు ట్రూ వాల్యూ మేనేజర్ సంతోష్ ఉన్నారు.

## శాంతిభద్రతల విషయంలో పోలీసులకు సహకరిస్తాం : బిజెపి



మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్ శంకర్‌కుమార్ నాయక్‌ను కలిసి సన్మానించిన మీర్‌పేట్ కార్పొరేషన్ బిజెపి బృందం

**సరూర్‌నగర్, జూలై 31 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని కార్పొరేషన్ బిజెపి నాయకులు స్పష్టం చేశారు. మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన నూతన ఇన్స్‌పెక్టర్ శంకర్‌కుమార్ నాయక్‌ను గురువారం కార్పొరేషన్ బిజెపి క్లస్టర్లు 1, 2 అధ్యక్షులు పసునూరి బిక్షపతిచారి, తులసి ముఖేష్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఆయనను బిజెపి నేతలు శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్పొరేషన్‌లో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన బిజెపి ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా ఉంటుందని తెలిపారు. అయితే పార్టీ తరపున నిర్వహించే కార్యక్రమాల సమయాల్లో పోలీసులకు సహకరిస్తామని వారు వెల్లడించారు. అయితే మీర్‌పేట్ కార్పొరేషన్‌లో రాజకీయాలకతీతంగా అందరినీ సమాన దృష్టితో చూడాలని వారు ఇన్స్‌పెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు రాత్లావత్ నీలా రవినాయక్, కొంద్రు గౌరీ శంకర్, ఎ. భీమ్‌రాజ్, ఇంద్రావత్ రవినాయక్, కీసర హరినాథ్‌రెడ్డి, జిల్లా పార్టీ కౌన్సిల్ సభ్యుడు కోడూరు సోమేశ్వర్, సీనియర్ నాయకులు సూల ప్రభాకర్, చెవ్వ శ్రవణ్‌కుమార్, బచ్చనమోని కాశీరాం యాదవ్, పార్టీ ప్రధాన కార్యదర్శి ధ్యాసాని తిరుపతిరెడ్డి, నాయకులు సిద్దాల శ్రీనివాస్, గోలి శ్రీనివాస్‌రెడ్డి, జగన్ ముదిరాజ్, బిజెవైఎం నాయకులు తుమ్మల రమేష్ ముదిరాజ్, రాఘవేందర్‌లతో పాటు అమర్‌నాథ్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మల్లేషం, భాస్కర్, ప్రభాకర్ చారి, భాస్కర్‌రెడ్డి, కోట్ల గోపాల్, ఆకుల రాజు, కార్తీక్ సాగర్, మనీష్ ముదిరాజ్, సుభాష్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మహిళా నాయకురాళ్లు లతశ్రీ, రజని పాల్గొన్నారు.

## మూసిలో మొసలి.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే



పోలీసులతో మాట్లాడుతున్న సుధీర్‌రెడ్డి

**ఎల్. బి. నగర్, జూలై 31 ప్రభాతవార్త:** మూసీ నదిలో మొసలి సంచరిస్తోందని పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సూచించారు. చైతన్యపురి డివిజన్ ఫణిగిరికాలనీ మూసినది ఒడ్డున ఉన్న శివాలయం వద్ద గత 6 రోజుల క్రితం మొసలి మూసి నది ఒడ్డున సంచరించే నాలుగు కుక్కల్ని నీళ్లలోకి ఎడ్చుకెల్లిందని దీంతో స్థానికులు భయాందోళన గురై స్థానిక చైతన్యపురి పోలీసులకు సమాచారం అందించారు. మొసలి సంచరిస్తున్న సమాచారం తెలుసుకున్న సుధీర్ రెడ్డి గురువారం సంఘటన స్థలానికి అటవీశాఖ అధికారులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులతో కలిసి పర్యటించారు. అటవీశాఖ అధికారులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసివైపు ఎవరు రాకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తక్షణమే మూసి పరివాహక ప్రాంతాల్లో సంచరిస్తున్న మొసళ్లను కట్టడి చేసే విధంగా ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకోవాలని, చుట్టుపక్కల ప్రజలు కూడా తమవంతుగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పశువుల దాన కోసం గడ్డికోసే వారు కొన్ని రోజులు అటువైపు వెళ్లకుండా ఉండడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి శరత్ చంద్రరెడ్డి, చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు తోట మహేష్‌యాదవ్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, కాలనీసబ్యులు కృష్ణారెడ్డి, అజయ్, ప్రబు, శ్రీనివాస్, రామకృష్ణ, గణేష్ పాల్గొన్నారు.

## ఘనంగా అయోధ్యనగర్ నల్ల పోచమ్మ ఆలయ చతుర్థ వార్షికోత్సవం



చండీహోమం నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకుడు ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ దంపతులు

**సరూర్‌నగర్, జూలై 31 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అయోధ్యనగర్‌లో శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ నాలుగవ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. కాలనీలో అమ్మవారి దేవాలయం నిర్మించి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆలయ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడైన స్థానిక మాజీ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వార్షికోత్సవ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి హోమం, చండీ హోమం భక్తిశ్రద్ధలతో జరిపారు. హోమ కార్యక్రమంలో పూర్ణాహుతి అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఆలయ చతుర్థ వార్షికోత్సవ పూజల్లో మాజీ కార్పొరేటర్ ఇంద్రావత్ రవినాయక్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు పల్లె జంగయ్యగౌడ్, కార్పొరేషన్ కాంగ్రెస్ ఎస్సీవిభాగం అధ్యక్షుడు మాదరి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నేత చెవ్వ శ్రవణ్‌కుమార్, ఆర్య వైశ్య సంఘం నాయకుడు తేరేటిపల్లి శ్రీనివాస్‌గుప్తతో పాటు కళ్లెం వెంకటరెడ్డి, జానయ్య, మూర్తి, టింకు, కూర రమేష్ గుప్త, కిరణ్, రాజేష్‌రెడ్డి, స్థానిక కాలనీలవాసులు, మహిళలు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులు ప్రారంభించిన కార్పొరేటర్



కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, జూలై 31 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ సింగరేణి కాలనీ రోడ్డు నెం. 14లో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను, సింగరేణి ఆఫీసర్స్ కాలనీలో ఫుట్‌పాత్ పనులను కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి, మన్నె శ్రీనివాస్, బొమ్మల ప్రశాంత్, సిఎస్ రెడ్డి, కె. ఎస్. ఎన్. రెడ్డి, సర్వేశ్వర్ రావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### మీర్‌పేట్ కొత్త ఇన్స్‌పెక్టర్‌ను కలిసిన బిఆర్ఎస్ నేతలు



మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్‌ను శాలువాతో సన్మానించిన రాంరెడ్డి, జంగారెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, జూలై 31 ప్రభాతవార్త:** మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ నూతన ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు తీసుకున్న శంకర్ కుమార్ నాయక్‌ను గురువారం బడంగ్‌పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, సీనియర్ నాయకులు భీమిడి జంగారెడ్డి, బోయపల్లి శేఖర్‌రెడ్డి, నందినేని నరేందర్‌రెడ్డిలు పిఎస్‌లో నూతన ఇన్స్‌పెక్టర్‌ను కలిసి శాలువాతో సన్మానించి అభినందించారు.

### గొలుసు చోరీ చేసిన నిందితుల అరెస్టు

**సైదాబాద్, జూలై 31 ప్రభాతవార్త:** తోటి ప్రయాణికుల్లా నటిస్తూ ఆటోలో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి నుండి బంగారు గొలుసును దొంగిలించిన నిందితులను సైదాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. యంజాల్‌లోని సంపద హోమ్స్ అపార్ట్‌మెంట్‌లో నివాసముండే తంగిరాల మోహన్‌రెడ్డి(62) ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం ఐఎస్ సదన్‌కు రావడానికి యంజాల్ వద్ద షేరింగ్ ఆటోలో ఎక్కాడు. అయితే ఆటో ప్రయాణించే సమయంలో అదే ఆటోలో ఉన్న గుర్తు తెలియని వ్యక్తులు మోహన్‌రెడ్డిని ఇబ్బందికి గురిచేయసాగారు. దీంతో ఆటోను ఆపమని చంపాపేటలోని సునిత ఆసుపత్రి సమీపంలో మోహన్‌రెడ్డి దిగిపోయాడు. మోహన్‌రెడ్డి దిగగానే ఆటో వెంటనే అక్కడ నుండి వెళ్లి పోయింది. ఆటోలో నుండి దిగిన వెంటనే మోహన్‌రెడ్డి తన మెడలోని బంగారు గొలుసు లేని విషయాన్ని గమనించా డు. ఆటోలో తనను ఇబ్బందికి గురిచేసిన వ్యక్తులే చైన్‌ను దొంగిలించి ఉంటారని గమనించి, వెంటనే సైదాబాద్ పోలీ సులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసు కుని దర్యాప్తు జరిపిన పోలీసులు నిందితులు హఫీజ్‌బా బానగర్‌కు చెందిన మహ్మద్ ఖాలెద్(26), మహ్మద్ ఫిరోజ్ అలీ ఖాన్ (30)లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుండి ఆటో, 14గ్రాముల బంగారు గొలుసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఇద్దరిపై సైదాబాద్, పహాడి షరీఫ్, అత్తాపూర్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదై ఉన్నాయి.

## జనహిత యాత్రకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



కెఎల్ఆర్‌తో కలిసి పరిగి జనహిత యాత్రలో పాల్గొన్న అమృతానాయుడు, కాట్నె పద్మశ్రీ తదితరులు

**సరూర్‌నగర్, జూలై 31 ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి, ఎఐసిసి పరిశీలకురాలు మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జనహిత యాత్రకు మహేశ్వరం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. తుక్కుగూడలోని నియోజకవర్గం కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం నుండి కెఎల్ఆర్ భారీ వాహన శ్రేణితో పరిగికి తరలి వెళ్లారు. పరిగికి తరలివెళ్ళిన పార్టీ శ్రేణుల్లో బడంగ్‌పేట్ కార్పొరేషన్, మీర్‌పేట్ కార్పొరేషన్ల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు అమృతానాయుడు, కాట్నె పద్మశ్రీ కూడా ఉన్నారు.

### నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఫస్ట్ ఎయిడ్ సెంటర్ల పై కేసులు నమోదు

**హయత్ నగర్, జూలై 31 ప్రభాతవార్త :** చట్ట విరుద్ధంగా వైద్యులుగా ప్రకటించుకుని ఆలోపతి వైద్యం నిర్వహిస్తున్న వారిపై హయత్ నగర్ పోలీసులు గురువారం కేసు నమోదు చేసారు. వివరాలు.... ఎంబీబీఎస్ అర్హత లేకుండా వైద్యులుగా ప్రకటించు కుని చట్ట వ్యతిరేకంగా ఆలోపతి వైద్యం అభ్యసిస్తూ రోగులకు మందులను సూచిస్తూ ఇంజెక్షన్లు ఇస్తున్నట్లు అందిన సమాచారంతో తెలంగాణ మెడికల్ కమిటీ బృందం తనిఖీలు నిర్వహించించి. ఈ తనిఖీలో హయత్ నగర్ విజయనగర్ కాలనీలోని బాలాజీ ఫస్ట్ ఎయిడ్ సెంటర్, విజయ బ్రాహ్మంద్ర ఫస్ట్ ఎయిడ్ క్లినిక్, సాయి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకులు బహుళ పడకలను ఏర్పాటు చేసి రోగులకు ఇంజెక్షన్లు, ఐవీ ఫ్లూయిడ్‌లను ఇస్తున్న ట్లు గుర్తించారు. ఉస్మానియా వైద్యులు డా. దండెం లాలయ్య కుమార్ ఫిర్యాదు పోలీసులు సదరు ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌ల నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



సికింద్రాబాద్ డిఆర్ఎం కార్యాలయంలో డిఆర్ఎం గోపాలకృష్ణన్, సౌత్ సెంట్రల్ రైల్వే, రైల్వే చీఫ్ ఇంజనీర్ నాగభూషణంలను మర్యాదపూర్వకంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కలిసి నియోజకవర్గంలోని ఆర్‌యుబి మరియు ఆర్‌ఓబి పనులు త్వరగా చేపట్టాలని వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## బోడుప్పల్ ఆటో స్టాండ్ సమస్యను పరిష్కరించిన తోటకూర వజ్రేష్ యాదవ్



శ్రీ మల్లికార్జున ఆటో యూనియన్ సభ్యులు, కమిషనర్ దిల్లేశ్వర్ రావు తో మాట్లాడుతున్న మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, నత్తి మైసయ్య తదితరులు

**బోడుప్పల్, జులై 31 ప్రభాతవార్త ;** శ్రీ మల్లికార్జున ఆటో యూనియన్ బోడుప్పల్ సభ్యులు గత కొంతకాలంగా ఆటో స్టాండ్ స్థలం లేక బోడుప్పల్ కమాన్ పరిసర ప్రాంతాల్లో గల కాళీ ప్రదేశాల్లో ఆటోలు నిలవడంతో ఒకవైపు పోలీసులు, మరోవైపు ట్రాఫిక్ పోలీసులు ఆటోలను పెట్టనివ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఉప్పల్ డిపో వద్దగల ఆటో స్టాండ్ ను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉప్పల్ బస్ డిపో వద్ద గల స్థలంలో ఆటో స్టాండ్ ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించాలని పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రివేశ్వరరావును ఆదేశించారు . నెలకు 12 వేల రూపాయలు ఆటో కార్మికులకు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తానని, అర్హులైన ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తూ కార్మికులందరికీ అండగా ఉంటానని వజ్రేష్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నత్తి మైసయ్య, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, బిజెపి నాయకులు జెనిగే వెంకటేష్ యాదవ్, మల్లికార్జున ఆటో యూనియన్ సభ్యులు చిర్ర కుమార్, ఈశ్వర్ గౌడ్ శీను నాయక్, శివ గౌడ్, మల్లేశం, మహంకాళి, యాదగిరి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

### బోడుప్పల్ ఒకటో డివిజన్‌లో ఓపెన్ జిమ్‌కు శంకుస్థాపన



బోడుప్పల్ ఒకటో డివిజన్లో ఓపెన్ జిమ్‌ను శంకుస్థాపన చేస్తున్న మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కమిషనర్ శైలజ ,మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ కాలనీ వాసులు

**బోడుప్పల్ జూలై 13 ప్రభాతవార్త;** బోడుప్పల్ చెంగిచెర్ల పరిధిలో మహిత యంపవరింగ్ కమ్యూనిటీస్ వారి సహకారంతో ప్రభుత్వ పార్కు స్థలంలో ఓపెన్ జిమ్ ను బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కమిషనర్ శైలజ ,మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ డి ఈ చిరంజీవి, మున్సిపల్ అధికారులు, ఒకటో డివిజన్ వార్డ్ ఆఫీసర్ వెంకటేష్ కాలనీల అధ్యక్షులు ,కార్యదర్శులు కాలనీ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, మహిళలు పాల్గొనడం జరిగింది.

### ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఉద్యమకారులు.

**హయత్ నగర్, జులై 31 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భాగస్వాములైన ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో హయత్ నగర్ డిప్యూటీ తహసిల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని, 25 వేల పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, వారిని స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగె విష్ణువర్ధన్, ప్రతినిధులు వసుపరి బలరాం, ఎర్ర రవీందర్, రాజు నాయక్, వరలక్ష్మి నీరజ, మున్సిపల్ అధ్యక్షులు జోర్క రాము ముదిరాజ్, చిత్రం కృష్ణ పాల్గొన్నారు.

## సమాజంలో అభాగ్యుల పట్ల సేవాభావం కల్గి ఉండాలి : గుమ్మకొండ



కీర్తన అనాథ ఆశ్రమం లో నిత్యావసర వస్తువులు విరాళంగా అందజేస్తున్న విట్ఠల్ రెడ్డి తదితరులు.

**వనస్థలిపురం. జూలై. 31. ప్రభాతవార్త :** సమాజంలో అభాగ్యుల పట్ల సేవాభావం కల్గివుండాలని నాగార్జున విద్యాసంస్థల ఛైర్మన్ గుమ్మకొండ విట్ఠల్ రెడ్డి పేర్కొన్నారు. సాగర్ రోడ్డు లోని హస్తినాపురం సెంట్రల్ కాలనీలో గల నాగార్జున మాంటిస్సోరి, ఐ. ఐ. టి. కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు హస్తినాపురం లోని కీర్తన అనాథ ఆశ్రమానికి ఎనిమిది కింటాల్లా బియ్యం, 50 కేజీ ల కందిపప్పు విరాళంగా అందజేశారు. పాఠశాల లో గురువారం ఛారిటీ డే నిర్వహించారు. విద్యార్థుల నుండి సేకరించిన సరకులకు తోడు మరికొంత కలిపి ఆశ్రమానికి విరాళం గా అందజేశారు. ఈ సందర్భంగా నాగార్జున విద్యాసంస్థల ఛైర్మన్ గుమ్మకొండ విట్ఠల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల లో సేవాభావం కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. చిన్నారులకు సమాజం పట్ల అవగాహన కల్పించి, ఉత్తమ పౌరులు గా తీర్చిదిద్దేఅందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ గుమ్మకొండ రజినీ విట్ఠల్ రెడ్డి, సి. ఏ. ఓ. శేషారావు, అకడమిక్ డీన్ ఎస్. రాజశేఖర్, ప్రిన్సిపాల్ పద్మావతి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



హైడ్రా కమీషనర్ రంగనాథ్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, సాయిజన్ శేఖర్

**నాచారం, జులై 31 ప్రభాతవార్త :** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్ బుద్ధ భవన్‌లో గురువారం కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా నాచారం లోని పటేల్ గుంటచెరువు మరియు హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు, కాప్రా చెరువు, రామాంతపూర్ పెద్ద చెరువు, చిన్న చెరువుల్లో పూడిక తీత, సుందరీకరణ గురించి చర్చించడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా వచ్చి చెరువులను సందర్శిస్తామని ఆయన తెలిపారని వారు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, మహేష్ గౌడ్, నవీన్ గౌడ్, కాలేరు నవీన్ పాల్గొన్నారు

## దేశంకోసం ప్రాణాలర్పించిన గొప్ప వీరుడు కెప్టెన్ వీర రాజారెడ్డి



కెప్టెన్ వీర రాజారెడ్డికి నిఘనివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, బిజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్, బేతిసుభాష్ రెడ్డి తధితరులు

**నాచారం, జులై 31 ప్రభాతవార్త :** దేశంకోసం ప్రాణాలర్పించిన గొప్ప వీరుడు కెప్టెన్ వీర రాజారెడ్డి అని పలువురు రాజకీయ నాయకులు పేర్కొన్నారు. కెప్టెన్ వీర రాజారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని గురువారం హబ్సిగూడ స్ట్రీట్ నెం. 8లో ఉన్న వీర రాజా రెడ్డి విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ రావు, బేతి సుభాష్ రెడ్డితో పాటు వీర రాజారెడ్డి కుటుంబ సభ్యులు మురళీధర్‌రెడ్డి, సోదరి సుచిత్రా రెడ్డి, సోదరుడు ప్రశాంత్ రెడ్డి, యాదవ రెడ్డితో పాటు పలువురు పాల్గొని ఆయన విగ్రహానికి ఘన నివాళులర్పించారు.

## ఎల్లుండి రేణుక ఎల్లమ్మ బోనాలు



బోనాల జాతర వివరాలు వెల్లడిస్తున్న అమ్మవారు సోమ వెంకటమ్మ

**ఎల్. బి. నగర్, జూలై 31 ప్రభాతవార్త:** ఈనెల మూడవ తేదీ ఆదివారం రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు రేణుక ఎల్లమ్మతల్లి దేవాలయం వ్యవస్థాపకురాలు శ్రీమాత శక్తిపీఠం దేవిఉపాసకులు, పీఠాధిపతి గురుమాత సోమ వెంకటమ్మ తెలిపారు. కొత్తపేట డివిజన్ మారుతినగర్‌లోని శ్రీరేణుకఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దేవాలయం ఆవరణలో గురువారం ఆమె మాట్లాడుతూ ఆదివారం బోనాలజాతర, సాయంత్రం తొట్టెల ఊరేగింపు, నాలుగవ తేదీ సోమవారం రంగ ప్రవేశం భవిష్యవాణి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం దేవాలయం వద్ద విస్తృత ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకోవాలని సూచించారు. రేణుక ఎల్లమ్మ కృపతో భక్తులందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారని అన్నారు.

### ప్రజా శ్రేయస్సే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం:దేప



మహేష్‌గౌడ్‌కు స్వాగతం పలుకుతున్న భాస్కర్‌రెడ్డి

**ఎల్. బి. నగర్, జూలై 31 ప్రభాతవార్త:** ప్రజా శ్రేయస్సే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని టిపిసిసి సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనహిత పాదయాత్రకు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనహిత పాదయాత్ర, శ్రమదానం కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే కిచెన్నగారి లక్ష్మా రెడ్డి సూచనల మేరకు జనహిత పాదయాత్రకు శ్రీకారం చుట్టిన టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌కు మహేశ్వరం నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికినట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్‌జూడోయాత్రను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణలో ప్రజల చెంతకు మరింత చేరువయిందుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షినటరాజన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో జనహిత పాదయాత్ర, శ్రమదానం కార్యక్రమానికి శ్రీకారం చుట్టినమహేష్‌కుమార్‌గౌడ్‌కి సంఘీభావాన్ని ప్రకటిస్తూ భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



దుకాణంలో దొరికిన లక్ష రూపాయల బంగారు ఉంగరాన్ని తిరిగి వినియోగదారుడికి నిజాయితీతో తిరిగి ఇచ్చిన షాప్‌లో పనిచేసే నందినిని శాలువాతో సత్కరించి రూ.5వేల నగదును అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి(ఎల్. బి. నగర్, ప్రభాతవార్త)